LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 300, | పేజీలు -12 | శుక్రవారం - 05 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

### మా బంధం దౌత్యానికి మించినది

## సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు



ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం

చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త కారుపై

## జీఎస్టీ ఎత్తివేత.. ఎందుకంటే?




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోసం కొత్త బీఎండబ్ల్యూ కారు కొనుగోలు

రూ.3.66 కోట్ల విలువైన కారుపై జీఎస్టీ, సెస్సుల మినహాయింపు

జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయం

### రష్యా, చైనాలను ఎదుర్కోవడానికి సైన్యాన్ని

## సన్నద్ధం చేయండి: పెంటగాన్ కు ట్రంప్ ఆదేశాలు

పుతిన్, జిన్‌పింగ్, కిమ్ కలయిక నేపథ్యంలో అమెరికా అప్రమత్తం



సైనిక సన్నద్ధతను పెంచాలని ట్రంప్ కీలక ఆదేశం

ట్రంప్ ఆదేశాలతో అమెరికా సైన్యంలో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం



## ఓనర్ రమణమ్మ గారూ.. రండి !

- ఇంజనీర్ తరహాలో ప్రతీ గోడను పరిశీలన
- నిర్మాణ నాణ్యతపై సంతృప్తి చెందిన సీఎం, ఇదే తరహాలో ఇతర చోట్ల కూడా నిర్మించాలి
- ఇందిరమ్మ ఇంటి నాణ్యతపై రేవంత్ ఆరా
- ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా ?
- తమ గ్రామానికి పీహెచ్‌సీ కావాలని సీఎంను కోరుదామనుకున్నామని, కానీ హడావుడిలో సాధ్యం కాలేదు

## జీఎస్టీపై మోదీ సర్కార్ ‘కుంభకర్ణ నిద్ర’ వీడింది

- 8 ఏళ్ల తర్వాత జీఎస్టీపై మోదీ సర్కార్ మేల్కొందన్న ఖర్గే
- తాము తెస్తే వ్యతిరేకించి ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్నారని విమర్శ
- ‘ఒకే దేశం, ఒకే పన్ను’ను ‘ఒకే దేశం, 9 పన్నులు’గా మార్చారంటూ ఫైర్
- సామాన్యులపై భారం మోపిన ‘గబ్బర్ సింగ్ ట్యాక్స్’ ఇదేనని మండిపాటు
- రాష్ట్రాలకు ఐదేళ్లపాటు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలని డిమాండ్



ఢిల్లీ: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం ‘కుంభకర్ణ నిద్ర’ వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మిగతా..2లో

# శాఖల మధ్య సమన్వయంతోనే వరద నష్టాలను తగ్గించగలం

### సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

- ★ ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేయలేం
- ★ మరమ్మతులు, నిర్మాణాలు, తాత్కాలికం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలి
- ★ ఎరువుల పంపిణీలోనూ సమన్వయలోపం వల్లే సమస్యలు వస్తున్నాయి
- ★ యూరియా పంపిణీలో ముందుగా రైతులకు టోకెన్లు ఇచ్చి గందరగోళం లేకుండా చూడాలి



ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఉంటేనే.. వరద నష్టాలను తగ్గించగలమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేయలేమన్నారు. కామారెడ్డి జిల్లాలో వరదనష్టంపై కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు అవసరమో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరమ్మతులు, నిర్మాణాలు, తాత్కాలికం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎరువుల పంపిణీలోనూ సమన్వయలోపం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. యూరియా పంపిణీలో ముందుగా రైతులకు టోకెన్లు ఇచ్చి గందరగోళం లేకుండా చూడాలన్నారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమస్యలపై 15 రోజుల తర్వాత మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్టు చెప్పారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, వివిధశాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

కామారెడ్డి:భారీ వర్షాలు, వరదల వల్ల నష్టం జరిగిన చోట శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని



ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. వరదల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గారు స్థానికులతో మాట్లాడారు. కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో మిగతా..2లో




## జనవరిలో స్థానిక పోరు.. ఏపీ ఎన్నికల సంఘం ఏర్పాట్లు

- వచ్చే ఏడాది ఏప్రిల్ లో ముగియనున్న సర్పంచ్ ల పదవీకాలం
- 3 నెలల ముందే ఎన్నికలు నిర్వహించే ఏర్పాట్లలో ఎస్ఈసీ
- పంచాయతీరాజ్‌శాఖ, పురపాలక కమిషనర్లకు ఇప్పటికే లేఖలు

### పామాయిల్‌పై సుంకాల తగ్గింపుతో

## రైతులకు తీవ్ర నష్టం: భట్టి విక్రమార్క

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలి



రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను కేంద్ర హోం మంత్రికి వివరణ

### ‘ఓట్ చోర్..’ దీదీ ఘాటు వ్యాఖ్యలతో

## రణరంగంగా బెంగాల్ అసెంబ్లీ



బీజేపీ ఎమ్మెల్యేల జై శ్రీరాం నినాదాలతో, అరుపులతో, ఈడ్చివేతలతో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రణరంగాన్ని తలపించింది. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేయగా.. అడ్డుకునేందుకు వాళ్లు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పరిస్థితి అదుపు తప్పడంతో మార్షల్స్ సాయంతో బీజేపీ ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించేశారు.

## బెట్టింగ్ యాప్ కేసు.. క్రికెటర్ శిఖర్ ధవన్‌కు ఈడీ సమన్లు

అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం



1xBet అనే యాప్‌తో సంబంధాలపై ఆరా తీయనున్న అధికారులు

మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద వాంగ్మూలం నమోదు




## పిఠాపురం నియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు ప్రత్యేక కానుకలు పంపిన పవన్ కల్యాణ్

- పిఠాపురంలో ఒకరోజు ముందే మొదలైన ఉపాధ్యాయ దినోత్సవ సందడి
- నియోజకవర్గంలోని 2 వేల మంది గురువులకు పవన్ కల్యాణ్ కానుకలు
- మహిళా టీచర్లకు చీరలు, పురుషులకు ప్యాంటు-షర్టు క్లాత్‌ల అందజేత

# నేడు ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్ భేటీ..

## ఢిల్లీకి పయనం

- మర్యాదపూర్వకంగానే ప్రధానితో సమావేశం
- భేటీ అనంతరం నేడు మధ్యాహ్నం రాష్ట్రానికి తిరుగుపయనం
- అమరావతిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న మంత్రి
- ‘ఎక్స్’ వేదికగా జీఎస్టీ సంస్కరణలను స్వాగతించిన లోకేశ్




అమరావతి: ఏపీ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సెప్టెంబర్ 5వ తేదీ ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. ఈ భేటీ కోసం మంత్రి లోకేశ్ రాత్రే ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్ జరపనున్న ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వక భేటీ అని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలో ప్రధానితో సమావేశం ముగిసిన వెంటనే మంత్రి లోకేశ్ తిరిగి రాష్ట్రానికి పయనం కానున్నారు. మిగతా..2లో

### ప్రద్యుమ్నతో నారా లోకేశ్ కు

## సంబంధాలున్నాయి: సజ్జల

ఏపీ లిక్కర్ స్కాంలో లోకేశ్ పై సజ్జల తీవ్ర ఆరోపణలు

బ్యాంక్ ఖాతా లేని భీమ్ కంపెనీతో లావాదేవీలు ఎలా సాధ్యం? అని ప్రశ్న

సిట్ పేరు అడ్డం పెట్టుకుని టీడీపీ, ఎల్లో మీడియా విష ప్రచారం చేస్తున్నాయని విమర్శలు



అమరావతి: ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మంత్రి నారా లోకేశ్ కు సంబంధాలున్నాయంటూ వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో ప్రచారంలో ఉన్న ప్రద్యుమ్న అనే వ్యక్తికి లోకేశ్ తో సంబంధాలున్నాయని, గతంలో లోకేష్ ‘స్టూడియో-ఎన్’ ఛానెల్‌ను ప్రమోట్ చేశారని ఆయన వెల్లడించారు. స్టూడియో-ఎన్ చానల్లో గతంలో ప్రద్యుమ్న క్రియాశీలక డైరెక్టర్ గా వ్యవహరించాడని తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో తమ వారిపై వస్తున్న ఆరోపణలను సజ్జల తీవ్రంగా ఖండించారు. యాక్టివిటీ లేని భీమ్ కంపెనీకి అసలు బ్యాంక్ ఖాతానే లేదని, మిగతా..2లో

# 'ఓట్ చోర్..' దీదీ ఘాటు వ్యాఖ్యలతో రణరంగంగా బెంగాల్ అసెంబ్లీ

ఢిల్లీ: బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు.. ప్రతిపక్ష బీజేపీ ఆందోళనలతో బెంగాల్ అసెంబ్లీ గురువారం అట్టుడికిపోయింది. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కూలీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టీఎంసీ ప్రభుత్వం ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. అయితే ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ.. సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. బీజేపీని బెంగాల్ వ్యతిరేక పార్టీగా అభివర్ణించిన ఆమె.. ఓట్ల చోరీతో అతిపెద్ద దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. పార్లమెంట్‌లోనూ టీఎంసీ ఎంపీలను సీఐఎస్ఎఫ్ బలగాలను ఉపయోగించి ఏ విధంగా వేధించారో అంతా చూశారని అన్నారామె. బెంగాలీలను మోదీ, అమిత్ షాలు వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారామె. "బీజేపీ అవినీతి పార్టీ. ఓట్ల దొంగ. అతిపెద్ద దోపిడీ పార్టీ. బీజేపీ నుంచి బెంగాల్‌ను, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది అని ఆమె ప్రసంగించారు. ఆ సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు "జై శ్రీరాం" నినాదాలతో ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో ఆమె మరింత స్వరం పెంచారు.

"రాసిపెట్టుకోండి. బెంగాల్ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా పోతాడు. మీరు చేసే రాజకీయాలకు.. అధికార పీఠం నుంచి ప్రజలు మిమ్మల్ని దించేస్తారు. మోదీ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం" అని అన్నారామె. బీజేపీ ఎమ్మెల్యేల ప్రవర్తన అన్‌పార్లమెంటరీగా ఉందన్న ఆమె.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే బెంగాలీలపై దాడులు జరుగుతున్నందున అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో.. బీజేపీ సభ్యులు మరింతగా ఊగిపోయారు. టీఎంసీ సభ్యులతో వాగ్వాదానికి దిగడంతో ఒకరినొకరు తోసేసుకున్నారు. దీంతో.. చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ సహా బీజేపీ ఎమ్మెల్యేలను ఇవాల్టి సెషన్ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు. అయితే.. ఆయన బయటకు వెళ్లేందుకు నిరాకరించడంతో మార్షల్స్ సాయంతో బయటకు బలవంతంగా పంపించేశారు. ఈ క్రమంలో ఆయన స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు.. ఈ పరిణామంతో ప్రతిపక్ష నేత సువేందు అధికారి హుటాహుటిన అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ కేడర్‌ను గూండాలుగా అభివర్ణించారు. టీఎంసీ గూండాలు శంకర్ ఘోష్‌పై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారాయాన. మమతా బెనర్జీనే అతిపెద్ద దొంగ అని అన్నారు. ఇదిలా ఉంటే.. బెంగాల్ అసెంబ్లీ స్పెషల్ సెషన్ కార్యకలాపాలకు అడ్డుతగిలారని సువేందు అధికారిని ఇదివరకే సభ నుంచి సస్పెండ్ చేశారు.

# జనవరిలో స్థానిక పోరు.. ఏపీ ఎన్నికల సంఘం ఏర్పాట్లు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ లో సర్పంచ్ ల పదవీ కాలం, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం మార్చిలో ముగియనుండగా.. చట్టంలోని వెసులుబాట్ల మేరకు జనవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఈసీ ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ మేరకు పురపాలక, పంచాయతీరాజ్ కమిషనర్లకు ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ బుధవారం లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

లేఖలో పేర్కొన్న షెడ్యూల్..

అక్టోబరు 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి, నవంబరు 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాల ప్రచురణ, నవంబరు 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకం, నవంబరు 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు, ఈవీఎంల ఏర్పాట్లు, డిసెంబరు 15లోపు రిజర్వేషన్లు ఖరారు, 2026 జనవరిలో నోటిఫికేషన్, ఎన్నికల నిర్వహణ, ఫలితాల ప్రకటన.

# జీఎస్టీపై మోదీ సర్కార్ 'కుంభకర్ణ నిద్ర' వీడింది

మొదటి పేజి తరువాయి

ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. "మోదీ ప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే పన్ను' అనే నినాదాన్ని 'ఒకే దేశం, 9 పన్నులు'గా మార్చేసింది. 0%, 5%, 12%, 18%, 28% స్లాబులతో పాటు 0.25%, 1.5%, 3%, 6% ప్రత్యేక రేట్లను ప్రవేశపెట్టి గందరగోళం సృష్టించింది" అని ఆయన విమర్శించారు. సరళమైన పన్నుల విధానంతో 'జీఎస్టీ 2.0'ను తాము 2019, 2024 మేనిఫెస్టోలలోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. "2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోంది" అని ఆయన దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం పాలు, పెరుగు, పిండి, ధాన్యాలతో పాటు వ్యవసాయ రంగానికి చెందిన 36 వస్తువులపై జీఎస్టీ విధించిందని, అందుకే తాము దీనిని 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' అని పిలుస్తున్నామని ఖర్గే అన్నారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కానీ కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నేడు ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్ భేటీ..

నేడు మధ్యాహ్నానికల్లా ఆయన రాష్ట్రానికి చేరుకుంటారని సమాచారం. అనంతరం ఆయన నేరుగా అమరావతిలో జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలను స్వాగతిస్తున్నాం: మంత్రి లోకేశ్

జీఎస్టీలో భాగంగా ఇప్పటివరకు ఉన్న నాలుగు శ్లాబులను రెండుకు కుదించడం, నిత్యావసరాలపై పన్ను రేట్లను తగ్గించడం వంటివి వృద్ధికి దోహదపడే సానుకూల నిర్ణయాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దేశ పన్నుల విధానాన్ని మరింత సరళతరం చేస్తాయని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యంగా పెన్సిళ్లు, షార్ప్‌నర్‌లు, వ్యాయామ పుస్తకాలు (ఎక్సర్‌సైజ్ బుక్స్), మ్యాపులు, చార్టుల వంటి వాటిపై జీఎస్టీ తగ్గించడాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. ఇలాంటి చర్యలు విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సరళమైన, వృద్ధికి అనుకూలమైన పన్నుల విధానాన్ని తీసుకొచ్చినందుకు ప్రధాని మోదీని ఆయన ప్రశంసించారు.

# ఓనర్ రమణమ్మ గారూ.. రండి !

భద్రాద్రి కొత్తగూడెం: ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రిబ్బన్ కటింగ్‌కే సీఎం రేవంత్‌రెడ్డి పరిమితం కాలేదు. ఇంజనీర్ తరహాలో ప్రతీ గోడను పరిశీలించారు. ఎలా నిర్మించారు.. నాణ్యత ఉందా లేదా అని ఆరా తీశారు. నిర్మాణ నాణ్యతపై సంతృప్తి చెందిన సీఎం, ఇదే తరహాలో ఇతర చోట్ల కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు.

ఓనర్ రమణమ్మ గారూ.. రండి !

బెండాలపాడులో గృహప్రవేశం సమయంలో పూజ పూర్తయిన వెంటనే కొబ్బరికాయ కొట్టే సమయంలో 'ఇంటి ఓనర్ రమణమ్మ గారూ.. రండి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలిచారు. ఇల్లు బాగుందని మెచ్చుకున్నారు. ఈ సమయంలో రమణమ్మ కూతురు లిఖితను ఏం చదువుతున్నావని ప్రశ్నించగా.. డిగ్రీ చదువుతున్నానని బదులిచ్చింది. బాగా చదువుకోవాలని సీఎం సూచించారు. అనంతరం ఆ ఇంటి ఆవరణలో కొబ్బరి మొక్క నాటి.. ఇది ఎంత ఎదిగితే మీ కుటుంబం అంత పచ్చగా ఉంటుందన్నారు. అనంతరం కుటుంబంతో ఫొటో దిగారు.

ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా ?

'నర్సమ్మా.. అంతా సంతోషమేనా, ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా' అని రేవంత్‌రెడ్డి అడిగినప్పుడు 'మాకు అంతా మంచే జరిగింది సార్, మీరు రావడం మాకు చాలా సంతోషంగా ఉంది.. సీఎం సార్ వచ్చి మా ఇల్లు ఓపెన్ చేస్తారని అస్సలు అనుకోలేదు అంటూ ఆమె బదులిచ్చింది. అనంతరం ఇంట్లో చాప మీద కూర్చున్నాక ఇంటిని పరిశీలిస్తూ పిల్లర్లు వేసి కట్టారా లేక గోడ మీదనే శ్లాబ్ వేశారా అని అడిగారు. పిల్లర్లు వేసి కట్టామంటూ నర్సమ్మ కుటుంబ సభ్యులు చెప్పగా.. అలా కడితేనే ఇల్లు బాగా ఆగుతుందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి మక్క గారెలు, పాయసం అందించారు. నర్సమ్మ ఒడిలో ఉన్న ఆమె మనుమరాలు పాన్విశ్రీ వెన్సికకు సీఎం పాయసం తినిపించారు. 'నీ పేరేంటి, ఏ ఊరు' అని అడగగా.. ఆ చిన్నారి నమస్తే సార్ అంటూ బదులిచ్చింది. గృహ ప్రవేశం సందర్భంగా కుటుంబసభ్యులకు చీర, ప్యాంటు, షర్టులను ప్రభుత్వం తరఫున సీఎం అందించారు. తమ గ్రామానికి పీహెచ్‌సీ కావాలని సీఎంను కోరుదామనుకున్నామని, కానీ హడావుడిలో సాధ్యం కాలేదని ఇందిరమ్మ లబ్ధిదారులు తెలిపారు.

# ప్రద్యుమ్నతో నారా లోకేశ్ కు సంబంధాలున్నాయి: సజ్జల

యాక్టివిటీ లేని భీమ్ కంపెనీకి అసలు బ్యాంక్ ఖాతానే లేదని, అలాంటి కంపెనీ ద్వారా లావాదేవీలు ఎలా జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు లేని స్కామ్‌ను సృష్టించి, ప్రజల్లో విషం నింపేందుకు కట్టుకథలు అల్లుతున్నారని విమర్శించారు. సిట్ పేరుతో టీడీపీ, ఎల్లో మీడియా కలిసి కుట్రలు పన్నుతున్నాయని, తమ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా ఉండేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలపైనా సజ్జల స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలోనే రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే యూరియాకు కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో కూడా లంచాలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్ ఫేక్ వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి విష ప్రచారానికే పరిమితమయ్యారని సజ్జల విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్‌డీవో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.

# యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి: ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సల్ హెల్త్ పాలసీ కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.

జీఎస్టీ సంస్కరణలు.. కోట్ల కుటుంబాల కష్టాలను తొలగిస్తాయి: పవన్‌కల్యాణ్

2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు.

కొత్తగా 10 వైద్య కళాశాలలకు ఆమోదం

మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# జీఎస్టీ సంస్కరణలు.. కోట్ల కుటుంబాల కష్టాలను తొలగిస్తాయి పవన్‌కల్యాణ్

అమరావతి: జీఎస్టీ శ్లాబుల్లో సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ఇచ్చిన హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని కొనియాడారు. ఈ మేరకు 'ఎక్స్'లో పవన్ పోస్ట్ చేశారు. "జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా సంస్కరణలను ముందుకు తీసుకువచ్చారు. దీంతో పేద, మధ్యతరగతి, రైతులకు ఉపశమనం కలుగుతుంది. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడంతో ప్రజలపై భారం ఉండదు. పేదల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించడాన్ని స్వాగతిస్తున్నాను. ఈ సంస్కరణలు దేశంలోని కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయి. ప్రజల సంక్షేమం కోసం సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు జీఎస్టీ కౌన్సిల్‌కు నా కృతజ్ఞతలు. ఈ ఏడాది ప్రారంభంలో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచారు. ఈ జీఎస్టీ సంస్కరణలు దేశానికి నిజమైన దీపావళి బహుమతిగా నిలుస్తాయి" అని పవన్ పేర్కొన్నారు.

# మా బంధం దౌత్యానికి మించినది సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త కారుపై జీఎస్టీ ఎత్తివేత.. ఎందుకంటే?

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక ప్రయాణాల నిమిత్తం కొనుగోలు చేయనున్న అత్యంత భద్రత కలిగిన నూతన బీఎండబ్ల్యూ కారుకు పన్నుల నుంచి పూర్తి మినహాయింపు లభించింది. రూ.3.66 కోట్ల విలువైన ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనంపై విధించాల్సిన ఐజీఎస్టీ, కాంపెన్సేషన్ సెస్సును రద్దు చేస్తూ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి వాహనం ఒక విలాసవంతమైన వస్తువు కాదని, దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక ఆస్తి అనే ప్రత్యేక కారణంతో ఈ వెసులుబాటు కల్పించారు. సాధారణంగా ఇలాంటి విదేశీ కార్ల దిగుమతిపై 28 శాతం ఐజీఎస్టీతో పాటు కస్టమ్స్ సుంకం, అదనపు సెస్సులు భారీగా ఉంటాయి. అయితే, రాష్ట్రపతి భద్రత దృష్ట్యా ఈ వాహనం అత్యంత ఆవశ్యకమని భావించిన జీఎస్టీ కౌన్సిల్ ఫిట్‌మెంట్ కమిటీ, పన్ను మినహాయింపు కోసం ప్రతిపాదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ఆమోదించింది. దీంతో రాష్ట్రపతి సచివాలయం ఎటువంటి పన్ను భారం లేకుండా ఈ వాహనాన్ని సమకూర్చుకోనుంది. ప్రస్తుతం రాష్ట్రపతి కాన్వాయ్‌లో మెర్సిడెస్ బెంజ్ ఎస్600 పుల్‌మ్యాన్ గార్డ్ లిమోసిన్ వాహనాన్ని వినియోగిస్తున్నారు. దీని స్థానంలో ఇప్పుడు అత్యాధునిక బీఎండబ్ల్యూ సెడాన్ చేరనుంది. ప్రస్తుతం వాడుతున్న కారులో బుల్లెట్ల నుంచి, పేలుళ్ల నుంచి రక్షణ కల్పించే వ్యవస్థలు, మల్టీ లేయర్ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, దాడులు జరిగినప్పుడు దానంతట అదే మూసుకుపోయే ఫ్యూయల్ ట్యాంక్, ప్రత్యేక ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ వంటివి ఉన్నాయి. కొత్తగా రాబోయే బీఎండబ్ల్యూ కారులో ఇంతకంటే అధునాతన భద్రతా ప్రమాణాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఇలాంటి పన్ను మినహాయింపులు చాలా అరుదని, కేవలం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, ప్రత్యేక కేసుల్లో మాత్రమే ప్రభుత్వం అనుమతిస్తుందని అధికారులు తెలిపారు.

# రష్యా, చైనాలను ఎదుర్కోవడానికి సైన్యాన్ని సన్నద్ధం చేయండి: పెంటగాన్ కు ట్రంప్ ఆదేశాలు

ఢిల్లీ: అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తమ ప్రధాన ప్రత్యర్థులైన రష్యా, చైనాలను నిలువరించేందుకు సైనిక సన్నద్ధతను గణనీయంగా పెంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రక్షణ శాఖకు (పెంటగాన్) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లు బీజింగ్‌లో సమావేశమైన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికాకు వ్యతిరేకంగా ఈ మూడు దేశాల మధ్య బంధం బలపడుతోందనడానికి ఈ భేటీ ఒక సంకేతమని వాషింగ్టన్ భావిస్తోంది. ఈ ఆదేశాలను పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. అయితే, ఈ చర్యలు యుద్ధాన్ని కోరుకోవడం కోసం కాదని, కేవలం "యోధుల స్ఫూర్తిని పునరుద్ధరించడం" కోసమేనని ఆయన ఫాక్స్ న్యూస్‌కు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వ బలహీన విధానాల వల్లే దురదృష్టవశాత్తు రష్యా, చైనాలు దగ్గరయ్యాయి. అమెరికా నాయకత్వ లోపానికి ఇది నిదర్శనం. అందుకే మా సైన్యాన్ని పునర్నిర్మించి, నిరోధక సామర్థ్యాన్ని తిరిగి వ్యవస్థీకరించడానికి సిద్ధంగా ఉండాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించారు" అని వివరించారు. "మేము సంఘర్షణను కోరుకోవడం లేదు. యుద్ధాన్ని నివారించడానికి సిద్ధంగా ఉన్నాం అని చైనా, రష్యా సహా ఇతర దేశాలకు మేం స్పష్టం చేశాం" అని హెగ్సెత్ అన్నారు. మరోవైపు, రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో భారీ సైనిక పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్ ను జిన్‌పింగ్ సహా పుతిన్, కిమ్ వీక్షించారు. ఈ నేపథ్యంలో చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాలు ఏకమై అమెరికాకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ట్రంప్ నేరుగా ఆరోపించారు. ట్రంప్ తాజా ఆదేశాలతో అమెరికా సైన్యంలో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని... భవిష్యత్తులో మాస్కో, బీజింగ్‌ల నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహాలు అమలు చేయనున్నారని తెలుస్తోంది.

# పామాయిల్‌పై సుంకాల తగ్గింపుతో రైతులకు తీవ్ర నష్టం: భట్టి విక్రమార్క

ఢిల్లీ: రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు కలిసి వివరించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవబోతున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను కేంద్ర హోం మంత్రికి వివరించనున్నట్టు చెప్పారు.

# బెట్టింగ్ యాప్ కేసు.. క్రికెటర్ శిఖర్ ధవన్‌కు ఈడీ సమన్లు

ఢిల్లీ: టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌తో ముడిపడి ఉన్న మనీ లాండరింగ్ కేసులో విచారణ కోసం గురువారం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. అధికార వర్గాల కథనం ప్రకారం, 1xBet అనే అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన కేసులో ఈ విచారణ జరుగుతోంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద 39 ఏళ్ల ధావన్ వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేయనున్నారు. ఈ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన కొన్ని ప్రచార కార్యక్రమాల్లో ధావన్ పాల్గొన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, సదరు యాప్‌తో ఆయనకు ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీలపై స్పష్టత కోసమే ఈడీ ఆయన్ను ప్రశ్నించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇలాంటి అక్రమ బెట్టింగ్ యాప్‌ల ద్వారా ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొట్టడం, పన్నులు ఎగవేయడం వంటి పలు కేసులపై ఈడీ దేశవ్యాప్తంగా దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే గత నెలలో మరో మాజీ క్రికెటర్ సురేశ్ రైనాను కూడా ఈడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఇప్పుడు శిఖర్ ధావన్‌ను కూడా విచారణకు పిలవడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.

# పిఠాపురం నియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు ప్రత్యేక కానుకలు పంపిన పవన్ కల్యాణ్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. గురుపూజ్యోత్సవాన్ని పురస్కరించుకుని పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ప్రత్యేక బహుమతులు పంపి వారిని గౌరవించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న సుమారు 2 వేల మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఈ కానుకలు అందజేశారు. మహిళా టీచర్లకు చీరలు, పురుషులకు ప్యాంటు-షర్టు క్లాత్‌లను బహుమతులుగా అందించారు. ఈ ఉదయాన్నే పవన్ కల్యాణ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల విద్యాశాఖ కార్యాలయాలకు చేరుకున్నాయి. అక్కడ ఈ బహుమతులను ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు పంపిణీ చేశాయి. తమ శాసనసభ్యుడు, డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమను గుర్తుంచుకుని కానుకలు పంపడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.

# శాఖల మధ్య సమన్వయంతోనే వరద నష్టాలను తగ్గించగలం



కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తానని మాటిచ్చారు. వరద నష్టంపై గ్రామాల వారిగా అంచనాలు రూపొందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జీలు, మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పంట నష్టానికి సహాయం అందిస్తామన్నారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి గారు పర్యటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు, సలహాదారు షబ్బీర్ అలీ గారు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు గారు, తోట లక్ష్మీ కాంతారావు గారు, కాటిపల్లి వెంకట రమణారెడ్డి గార్లతో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. "వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో వరదల నష్టాన్ని అంచనా వేయాలి. పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు కూడా అంచనాలు రూపొందించాలి" అని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. "వరదల వల్ల ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారు ప్రజలకు అండగా నిలిచారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నిజమైన నాయకుడు. ఎమ్మెల్యే గారి లాగే కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు భారీ వరదను కూడా తట్టుకుని నిలబడి అందర్నీ కాపాడింది. తాత్కాలిక మరమ్మతులు చేశాం. అయితే ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడానికే ఇక్కడికి వచ్చాం. నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం.." అని ముఖ్యమంత్రి గారు బాధితులకు భరోసానిచ్చారు. మొదట తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి గారు ప్రజాప్రతినిధులతో కలిసి వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలను పరిశీలించారు. వరదల వల్ల లింగంపేటలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి బ్రిడ్జీని పరిశీలించారు. వరదలు వచ్చిన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితులపై అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అక్కడ స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కామారెడ్డి జీఆర్ కాలనీ సందర్శించిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు బాధితులతో మాట్లాడారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, పశుసంపద కోల్పోయిన వారికి సాయం అందించాలని ఆదేశించారు. "భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆస్తినష్టం జరిగినప్పటికీ అప్రమత్తంగా ఉండటం ప్రాణ నష్టం తగ్గించగలిగాం. వరదలు రాగానే క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందిగా జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క గారిని, సలహదారు షబ్బీర్ అలీ గారిని, ఎంపీ సురేష్ షేట్కర్ గారిని, ఎమ్మెల్యేలను ఆదేశించాను. ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటాం.." అని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. కామారెడ్డి చేరుకునే సమయంలో ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ ద్వారా జిల్లాలో నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా వీక్షించారు.

## కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతిని అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ



గద్వాల, లోకల్ గైడ్ :కులాంతర వివాహం చేసుకున్న జంటకు బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని తమ ఛాంబర్ నందు ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతిని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఐజా మండలం ఈడిగొనిపల్లి గ్రామానికి చెందిన ఎస్.మనీషా (వైఫ్ ఆఫ్ ఈ.వీరేంద్ర ) ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్నందుకు, ప్రభుత్వ కల్పించిన పథకం ద్వారా రూ. 2.50 లక్షల ప్రోత్సాహక బహుమతిని మంజూరైనట్టు తెలిపారు. ఈ మొత్తాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో జంటకు బాండ్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల హరీష్ రావు ఆహ్వానం మేరకు వినాయక మంటపాని సందర్శించిన

### బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్‌పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాల హరీష్ రావు ఆహ్వానం మేరకు రామకృష్ణ నగర్ వినాయక మండపాన్ని ప్రముఖ నేతలు మిద్దెల మల్లారెడ్డి, బాబు మోహన్ మల్లేష్, గణేష్ రెడ్డి ప్రత్యేకంగా సందర్శించారు. మండప కమిటీ సభ్యులు వారిని ఘనంగా స్వాగతించి, ఆశీర్వాదాల కోసం వినాయక స్వామి వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ..ప్రతి ఏటా ఎంతో శోభాయమానం గా జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు సమాజానికి ఐక్యత, సాంస్కృతిక విలువలు చాటిచెప్పే వేదికగా నిలుస్తున్నాయి అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, పాల్గొని ఉత్సవానికి మరింత వైభవం చేకూరుస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

## జగణపతి లడ్డూను రూ.1.90 లక్షలకు కైవసం చేసుకున్న

### -మిరియాల ప్రీతం అభినందనలు తెలిపిన కమిటీ సభ్యులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం సమీపంలోని గణేశ్ మండపంలో లడ్డు వేలం ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. శ్రీ గంగమ్మ తల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేలంలో మిరియాల ప్రీతం తన కుమార్తె మిరియాల నిహీరా పేరుమీద రూ.1,90,000/-కు లడ్డూను కైవసం చేసుకోవడం విశేషం. భక్తి, విశ్వాసానికి ప్రతీకగా మిరియాల కుటుంబం చూపిన ఈ అంకితభావం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక సంఘాలు, భక్తులు మిరియాల ప్రీతంని, చిన్నారి మిరియాల నిహీరా ను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వినాయకుడి ఆశీర్వాదం ఎల్లప్పుడూ వీరి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళాలు, భక్తులు, తదితరులు

## ప్రధాన అనుచరులతో కవిత రహస్య భేటీ..!

### -బీఆర్ఎస్ కు షాక్ ఇవ్వబోతోందా?



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెన్షన్, ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా అంతా రెండు రోజుల వ్యవధిలోని జరిగిపోయాయి. అయితే, తనకు ఎలాంటి పార్టీలతో సంబంధం లేదని, ఏ పార్టీలోనూ చేరబోనని ఇప్పటికే ఆమె కుండబద్దలు కొట్టారు. ఈ క్రమంలోనే కవిత కొత్త పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నారంటూ ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ మేరకు ఇవాళ ఆమె తన ప్రధాన అనుచరులు, జాగృతి ముఖ్య నేతలతో రహస్య సమావేశం నిర్వహించిన ట్లుగా తెలుస్తోంది. ఆ భేటీలో కొత్తగా పార్టీ పెడితే, తన వెంట నడిచేది ఎవరని ఆరా తీసినట్లుగా సమాచారం. ఇక బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ, అక్కడ ప్రాధాన్యం దక్కని ముఖ్య నాయకులు, మాజీ ఎమ్మెల్యేల జాబితాను తయారుచేసే పనిపై కవిత ఫోకస్ పెట్టారని టాక్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో యాక్టివ్ గా పని చేసిన ఉద్యమకారులను జాగృతిలో చేరాలని కవిత కోరబోతున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఇవాళ కల్వకుంట్ల కవిత మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలవ బోతున్నట్లుగా సమాచారం.బిఆర్ఎస్ పై సస్పెన్షన్ ప్రభావం ఉంటుందంటున్న విశ్లేషకులు, బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను బహిష్కరించడం ఆ పార్టీపై భవిష్యత్తులో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత వ్యవహారం బీఆర్ఎస్పీ ప్రభావం చూపించేదిగానే చూడాలని అంటున్నారు. కొందరేమో కవిత సస్పెన్షన్ విషయం ఇతర పార్టీలకు అస్త్రంగా మారుతుందని కామెంట్ చేస్తున్నారు. హరీష్ రావు ఏ పనిచేసినా కేసీఆర్ అనుమతి లేకుండా చేయరనే విషయం జగమెరిగి న సత్యమని, కవిత హరీశ్ పై అభియోగాలు మోపితే పరోక్షంగా కేసీఆర్ మోపి నట్లేనని పేర్కొంటున్నారు. ఇన్నాళ్లు 'కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్' తెలంగాణకు వరప్రదాయని అంటూ బీఆర్ఎస్ జబ్బలు చరిచిందని, తాజాగా హరీశ్ రావు పై కవిత చేసిన అవినీతి ఆరోపణలతో ఆ పార్టీ పూర్తిగా డిఫెన్స్ పడినట్లైందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కొత్త పార్టీ పెడితే, మనుగడ సాధ్యమేనా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ నాయకులు తాము ఉన్న పార్టీలను విభేదించి ఇతర పార్టీలో చేరారు. రాజకీయం గా అస్తిత్వం ఉన్న కొద్దిమంది నేతలు మాత్రమే సొంతంగా పార్టీలు పెట్టి ప్రజలలోకి వెళ్లారు. కానీ, అందులో కొన్ని మాత్రమే ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన పార్టీలు ఉన్నాయి. పార్టీలు పెట్టడం సులభమేనని, నడపడమే తలకుమించిన భారమనే అభిప్రాయాలు ఉన్నాయి. గతంలో మర్రి చెన్నారెడ్డి, తూళ్ల దేవేందర్ గౌడ్, మెగాస్టార్ చిరంజీవి, జిట్టా బాలకృష్ణా రెడ్డి, విజయ శాంతి, వైఎస్ షర్మిల పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయాయి. అయితే, తాజాగా కల్వకుంట్ల కవిత పెట్టబోయే పొలిటికల్ పార్టీ ప్రస్తుత రాజకీయాల నేపథ్యంలో ఆటుపోట్లను తట్టుకుని నిలబడుతుందా? లేక తిరుగులేని శక్తిగా ఎదుగుతుందా ? అనే ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి అని విశ్లేషకులు అంటున్నారు.

## అతిపెద్ద గిరిజన తెగ బంజారాల జోలికి వస్తే ఖబర్దార్

### -అల్ ఇండియా బంజారా సేవాసంఘ్ రాష్ట్ర జాయింట్ -సెక్రటరీ భూక్యా అల్వర్ స్వామి నాయక్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అన్నా, తమ్ముల వలె కలిసి ఉన్న గిరిజన తెగల మధ్య కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తెల్లం వెంకట్రావు, స్వయం బాబురావు వంటి నాయకులు బంజారాలను ఎస్టి జాబితా నుండి తొల గించాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా బంజారాలు ఎస్టీలలో చేరారని, ఇప్పుడు వారిని బయటకు తీసివేయాలనడం గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమేనని ఆయన తీవ్రంగా ఖండించారు.గిరిజన తెగలలో అతిపెద్ద తెగ బంజారాలు. మా జోలికొస్తే కాలి బూడిద అవుతారని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరిస్తూ, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే నేతలను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, వారిని ఎటువంటి పార్టీలోనూ చేర్చుకోవద్దని డిమాండ్ చేశారు. మేము పార్టీలకు అతీతంగా ఒక్కటై ప్రళయం సృష్టిస్తాం. జాగ్రత్త అని అల్వర్ స్వామి నాయక్ గర్జించారు. జై సెవాలాల్..జై బంజారా..

## బొల్లారం బాలాజీనగర్‌లో ఘనంగా మహా అన్నదానంలో

### -పాల్గొన్న..మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి-బాలాజీనగర్ యూత్ కమిటీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లో గణేష్ ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరై భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించడం విశేషం. ఈ శుక్రవారం జరగనున్న గణేష్ నిమర్జన వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని బాలాజీనగర్ యువత, కమిటీ సభ్యులు తెలిపారు. గణేష్ ఉత్సవాలను సమన్వయం చేస్తూ, యువతను ముందుకు నడిపిస్తూ దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి సహకారానికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా

### -గణనాథుని అన్నదాన ప్రారంభం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు డివిజన్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్తకుల ఆధ్వర్యంలో గణనాథుని మండపాన్ని అర్చకుల ఆశీర్వచనాల మధ్య ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి నవరాత్రులలో నిర్వహించే భక్తి కార్యక్రమాలు ప్రజలలో ఐక్యతను, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని అన్నారు. పఠాన్ చేరు ప్రజలతో కలిసి ప్రతి వేడుకలో పాలుపంచు కోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వంగరి అశోక్, మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.

## శేరిలింగంపల్లిలో వినాయక నవరాత్రి అన్నదానంలో

### -పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ పరిధిలోని పలు మండపాలను సందర్శించారు. గోపీనగర్, పాపిరెడ్డి కాలనీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మండపాలలో ప్రత్యేక పూజలలో పాల్గొని, స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..అన్నదానం మహాదానం. వినాయక ఉత్సవాలలో జరిగే అన్నదాన కార్యక్రమాలు సమాజంలో సానుభూతి, పంచుకోవాలనే మనసును పెంపొందిస్తాయి. పండుగలు సేవా కార్యక్రమాలకు వేదిక కావాలి, యువత ముందుకు వచ్చి సమాజ సేవలో భాగం కావాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక జిఎస్టి 2.0 సంస్కరణలు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దసరా, దీపావళి కానుకగా అమలు చేసిన జిఎస్టి 2.0 సంస్కరణలు ప్రతి కుటుంబానికి ఊరట, ప్రతి రంగానికి అభివృద్ధి తీసుకువస్తున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలలో ముఖ్యంగా సామాన్య ప్రజల భారం తగ్గేలా నిర్ణయాలు తీసుకోవడం చారిత్రాత్మకం నిర్ణయం అని అన్నారు.0 శాతం జిఎస్టి జీవన బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేశారు. పాలు, పన్నీర్, మందులు, పాఠశాల సామాగ్రి లాంటి అవసరమైన వస్తువులు కూడా పూర్తిగా జీఎస్టీ తీసి వేశారు. 5 శాతం జీఎస్టీ మాత్రమే, ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించే హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, సోపు, వైద్య పరికరాలు, పాల ఉత్పత్తులు, వ్యవసాయ పరికరాలు, రైతులకు అవసరమైన ఎరువులు, బిడ్డలకు సంబంధించిన వస్తువులు మొత్తం వీటన్నింటి మీద కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుంది. 18 శాతం జీఎస్టీ టీవీలు, ఫ్రిజ్‌లు, ఎయిర్ కండిషనర్లు, చిన్న కార్లు, బైకులు వంటి వినియోగ వస్తువులపై జిఎస్టి 18 శాతం కి తగ్గించబడింది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు ఒక పెద్ద ఊరట. 40 శాతం జిఎస్టి, సిగరెట్లు, పాన్ మసాలా, గుట్కా, లగ్జరీ కార్లు, 350 సీసీ పైబడిన బైకులు, యాట్లు, విమానాలపై 40 శాతం జీఎస్టీ విధించారు. ఆరోగ్యాని కి హాని కలిగించే,విలాసవంత మైన వస్తువులపై అధిక పన్ను విధించడం ద్వారా మంచి సమాజ నిర్మాణం దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నిర్ణయాలతో, సామాన్య ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుంది రైతులకు, విద్యార్థులకు మద్దతు లభిస్తుంది, ఏంఎస్ ఎంఈ లు, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి, సులభమైన ఫైలింగ్, డిజిటల్ నమోదు వలన వ్యాపారులకు సౌకర్యం కలుగుతుంది ప్రధాని మోదీనాయకత్వంలో అమలవుతున్న ఈ సంస్కరణలు నిజంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునే మార్గదర్శకం అవుతాయి. ప్రజల జీవితాన్ని సులభతరం చేసే ఈ నిర్ణయాలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాము అని అన్నారు.

## ఎద్దు మైలారం లో గణనాధుని ప్రత్యేక పూజలు

### -బీజేపీ జిల్లా అధ్యక్షురాలు..గోదావరి అంజిరెడ్డి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా ఎద్దు మైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బజరంగ్ దళ్ పార్క్‌లో ఆదిదేవుడు గణనాధుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేశారు. కుంకుమార్చనలో కాలనీ మహిళలు, వినాయక మండప కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, కాలనీ వాసులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల రక్తదానం అభినందనీయం.

### చావా రవి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు నందు మెగా రక్తదాన శిబిరాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ఆపదలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటమే కాక , రక్తదానం చేయడం పట్ల ఉన్న అపోహలను తొలగించినవారవుతారని అన్నారు. సామాజిక సేవ చేయడంలో టిఎస్‌యుటిఎఫ్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమాజాన్ని భాగస్వామ్యం చేసుకుని ఉద్యమిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రక్తదానశిబిరాన్ని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి సందర్శించి మాట్లాడుతూ, టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి, టిజిఈజెఏసి నల్లగొండ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి,పెరుమాళ్ల వెంకటేశం,టిఎన్జీఓ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు భిక్షం ,వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణదేవె, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ,నలపరాజు వెంకన్న,రాచమల్ల రమాదేవి,పగిళ్ల సైదులు, కొమ్రరాజు సైదులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం. మురళయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ టిఎస్‌యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి అధికారులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం

### వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన వంతెనల పరిశీలన



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఇటీవల జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి %-% భీంగల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. అదేవిధంగా సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడి వల్ల దాదాపు కిలోమీటరు వరకు పెద్ద ఎత్తున దెబ్బతిన్న బీ.టీ రోడ్డును, కూలిన హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన కరెంటు తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి కొట్టుకుపోయి, బ్రిడ్జి కూలిపోవడంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు,



సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు

# అన్నప్రసాద కార్యక్రమం నిర్వహణ

## ఆదిత్య శర్మ , వంశీకృష్ణ ఐలి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గురువారం రోజు న్యూ రెడ్డి కాలనీ రోడ్ నెం.2, పిసీ రెసిడెన్సీ అపార్ట్మెంట్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ రెడ్డి కాలనీ వాసులు దాదాపు 300 మంది హాజరైయ్యారని వారు తెలిపారు.విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో అపార్ట్ మేంట్, కాలని వాసుల ఆరోగ్యం, ఆనందం, సౌభాగ్యం కలగాలని ఆ దేవుడిని కృప కటాక్షం కలగాలని మొదట కుంకుమ పూజ నిర్వహించిన, అనంతరం అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగింది అని తెలిపారు.ఈ అన్నప్రసాద కార్యక్రమ నిర్వాహకులుగా ఆదిత్య శర్మ , వంశీకృష్ణ ఐలి , అలుగువెల్లి నరేందర్ ,వెల్పుల నవీన్ , రాజేందర్ కొలగాని , తబేటి రాజేందర్ ( రిటైర్డ్ పిడి.), గందారి యాదగిరి , ఆయిలు నరేందర్ , టాబేటి సతీష్ , గూడేపు శివాజీ , ముస్కు కార్తిక్, అశోక్ గౌడ్, కమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

## - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి



వరంగల్ (లోకల్ గైడ్) : వర్ధన్నపేట మండలంలోని మెజార్టీ ఎంపిటిసి స్థానాలను గెలుచుకొని మా బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోగల ఎంపీటీసీ గ్రామాలైన బండవుతాపురం,దమ్మన్నపేట, రామవరం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా తుళ్ల కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధిని కుంటుపరుస్తూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడమే కాకుండా కనీసం రైతులకు కూడా సకాలంలో యూరియా అందియలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. అసమర్థ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని, మండలంలోని మెజార్టీ ఎంపిటిసి,సర్పంచి స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆత్మ చైర్మన్ గుడ్ జాబ్ గోపాలరావు, మాజీ మార్కెట్ చైర్మన్ సంపత్ రెడ్డి, ఇల్లంద రాజరాజేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, గ్రామాల ఇన్చార్జిలు మాధవరావు,పెంచికల కుమారస్వామి, బొచ్చు యాదగిరి ఎండి రహీం, కొండేటి శ్రీనివాస్,కంచర్ల మహేష్, తిరుపతి సురేష్,మాజీ సర్పంచులు ఆర్జుల మంగా తిరుపతి రెడ్డి, మునిగల రాములు,మహేశ్వరపు వేణు బలక్కల రాజు, బరిగేలా డ్యానెల్, శనిగల.రవి,కుళ్ళ.వెంకటయ్య,పర్వతాలు, మండల యూత్ పొనుగోటి.చందర్ రావు, మాజీ ఎంపీటీసీలు మరుపట్ల.సురేష్,చిలుముల.సోమయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పాలయ్య, శ్యామే, బిట్టిముచూల సాంబయ్య, చులుముల.ఎల్లయ్య,విజేందర్ రెడ్డి,శ్రవణ్,మార్కెట్, డైరెక్టర్లు,ఆత్మ,పిఎసిఎస్ డైరెక్టర్లు,పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్‌ను ముందుగానే అంచనా వేయొచ్చు

## -గీతం పరిశోధకుడి నూతన వ్యవస్థ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కోవిడ్-19 వంటి మహమ్మారులను ముందుగా అంచనా వేయగల డీప్ లెర్నింగ్ ఆధారిత టైమ్ సిరీస్ ఫోర్కాస్టింగ్ వ్యవస్థను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పరిశోధక విద్యార్థి మైదం రాజేందర్ అభివృద్ధి చేశారు. టైమ్ సిరీస్ ఫోర్కాస్టింగ్, డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించి కోవిడ్-19 డేటా యొక్క విశ్లేషణాత్మక అధ్యయనం శీర్షికన ఈ పరిశోధన విజయవంత మైందని గణితం, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి తెలిపారు.2020 డిసెంబరు 1 నుండి 2022 ఫిబ్రవరి 12 వరకు రెండు సంవత్సరాల కాలంలో భారత్, ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా, బ్రెజిల్‌తో పాటు తెలంగాణలో నమోదైన కోవిడ్ కేసు ధోరణులను విశ్లేషించినట్టు వివరించారు. ఏఆర్ఐఎంఏ, ఎంఎల్ పి, ఈ ఎల్ఎంఎల్, ఎస్టిఎమ్ బిఐ- ఎల్ఎస్టిఎం, వంటి గణాంక, లోతైన అభ్యాస నమూనాల కలయికతో భవిష్యత్తు కేసులను అత్యధిక ఖచ్చితత్వంతో అంచనా వేసినట్టు తెలిపారు. ఈ పరిశోధన ద్వారా భవిష్యత్తు లో ఇటువంటి మహమ్మారులను అంచనా వేయడంలో డీప్ లెర్నింగ్ ఆధారిత పద్ధతులు కీలక పాత్ర పోషించగలవని డాక్టర్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.ఈ అధ్యయనాన్ని ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, డాక్టర్ హర్ష్ కె.వి.ల సమక్షంలో, ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ వై.ఎన్.రెడ్డి బాహ్య మూల్యాంకనం చేసినట్టు తెలిపారు

# గణపతి వద్ద అన్న ప్రసాద వితరణ.




తొర్రూర్ (లోకల్ గైడ్)వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొనీ తొర్రూరు మండలం సోమారం గ్రామాలలో పిఏసిఎస్ ఛైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి మరియు తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంచు. సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిశోర్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్ గారు, దేవరకొండ శ్రీనివాస్, గ్రామ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు మండలంలోని అమర్ సింగ్ తండాలో నాన్న పెద్ద నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ప్యాడ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, నాన్న పెదనాన్న ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సాకారం అందించాలన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆదేశాల తో ప్రభుత్వ బడులకు ఎల్లవేళలా తమ వంతు సహకారం అందజేస్తామని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కుషాల్,అనిల్, మనోహర్, తండా వాసులుజాటోతు నరేష్ నాయక్ హపావత్. సురేష్ నాయక్ మాజీ సర్పంచ్, హపావత్ గోపి, జాటోత్ బిచ్చ నాయక్ ,జాటోత్ బుజ్జి, జాటోత్ సుందర్ నాయక్ , జాటోత్ మంగ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల మండలంకు 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా



కొడకండ్ల (లోకల్ గైడ్) కొడకండ్ల మండలానికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది.మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్ తెలిపారు. గురువారం విలేకరులతోమాట్లాడుతూకొడకండ్ల మండలానికి ఈ వర్షాకాలంలో 950 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామన్నారు.గత వర్షాకాలంలో 920 మెట్రిక్ టన్నుల యూరియామాత్రమే వినియోగమైందన్నారు కాగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారం తో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా 40 టన్నులు అదనంగా మంజూరు చేయించమన్నారు.ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురవడంతో రైతులకు అదనంగా 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ఆయన తెలిపారు.శుక్ర, శని వారంనాటికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ మాయలో రైతులు పడకూడదు.బీఆర్ఎస్ అధికారం కోల్పోయి వెలవెలలాడుతోందని, రైతులపై రాజకీయాలు చేస్తూ తప్పుడు ప్రకటనలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని ఆయన అన్నారు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవిచూసిన టిఆర్ఎస్ అధికారం లేక కనీసం గ్రామపంచాయతీ ఎన్నికల్లో డిపాజిట్లు దక్కించుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెడుతుందని ఈ సందర్భంగా సురేష్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్ భారత్ మధ్య యుద్ధం జరగడంతో చైనా నుంచి దిగుమతి కావాల్సిన యూరియా కొంత ఆలస్యం జరుగుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేసిన ప్రకటనను సురేష్ నాయక్ స్వాగతించారు.త్వరలో రాష్ట్రానికి సరిపడా యూరియా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు మస్రం రవీందర్, నర్మెట ఉపేందర్ జిల్లా కార్యదర్శి బిక్షపతి,ఏఎంసీ డైరెక్టర్లు, దేశ గాని నాగరాజు, వనభోజ రమేష్. మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మహిళా అధ్యక్షురాలు అందే శ్రీవర్ణమాజీ ఎంపీటీసీ అందె,యాకయ్య,సీనియర్ నాయకులు మసురం మనోహర్, పనస శ్రీనివాస్, ఎన్నో శ్రీనివాస్, వెంకట్ రామ్, సోమశేఖర్ కడారి శివరాములు, అందె మల్లేష్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి నూతన విగ్రహావిష్కరణ



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండలంలోని మాచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ నూతన విగ్రహాన్ని మాజీ జడ్ పీ టీ సీ సభ్యురాలు బాసు శ్యామల ఆవిష్కరించారు. బలిగేరా గ్రామ మాజీ సర్పంచ్ విగ్రహాన్ని తయారు చేయించి పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బాసు శ్యామల మాట్లాడుతు, సర్వే పల్లి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని, నేటి ఉపాధ్యాయులు ఆయన అడుగు జాడలల్లో నడవాలన్నారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ, సర్వేపల్లి సమాజానికి అందించిన సేవలను, భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన అయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు.



అనంతరం తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమొంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు-పోలీస్ కమిషనర్ వెల్లడి

## శోభయాత్రలో 1300 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు

## శోభయాత్ర దారి పొడవున పటిష్టమైన నిఘా వ్యవస్థ, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, 200 సి.సి కెమెరాలతో ఏర్పాట్లు




నిజామాబాదు ,లోకల్ గైడ్ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు . గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు . అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని, సి.సి కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలలతోపర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు . పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .శోభయాత్రలో తప్పనిసరి సూచనలు పాటించాలని తెలిపారు .నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని,అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని సూచించారు .ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని అన్నారు . డి.జేలు పూర్తిగా నిషేదం అని హెచ్చరించారు .ఎటువంటి పుకార్లను నమ్మరాదని , మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు , వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు .అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: డయల్ 100 మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించగలరని తెలిపారు .ప్రజలందరూ ఈ గణేష్ శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.



# వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## - వర్ధన్నపేట ఎస్సై ఎన్ సాయిబాబు



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని వర్ధన్నపేట ఎస్సై ఎన్ సాయిబాబు తెలిపారు. బుధవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై ఎన్ సాయిబాబు మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా స్టేషన్ పరిధిలో 160 వినాయక మండపాలు పోలీస్ ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. ప్రతి మండపాన్ని జియో టాగ్ చేసి పోలీస్ భద్రత కల్పించాము. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. గురువారం రోజున 28, శుక్రవారం రోజున 88, శనివారం రోజున 44 వినాయకుల నిమజ్జనానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా కరెంటు తీగలకు తలగకుండా విగ్రహాలకు సరిపోవు వెహికల్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డీజేలకు ఎలాంటి పర్మిషన్ లేదు, డీజే లు వాడితే తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువుల దగ్గర చిన్న పిల్లలను తీసుకెళ్లకుండా ఈత వచ్చిన వారే వెళ్లాలని, చెరువుల దగ్గర అధికారులు సూచించిన విధంగా అధికారులకు సహకరించాలని అన్నారు.ముఖ్యంగా యువత ఆల్కహాల్ సేవించకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఉత్సవ కమిటీలకు, కమిటీ సభ్యులకు,భక్తులకు సూచించారు.

# భోసి వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



నిర్మల్ : లోకల్ గైడ్ :తానూర్ మండలం భోసి గ్రామంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన గణేష్ పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. గ్రామస్థులతో కలసి పూజలు నిర్వహించిన కలెక్టర్, సమాజంలో ఐక్యత, సౌహార్దం నెలకొని శాంతి%-%సమృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం భోసి వరసిద్ధి వినాయకుని ఆలయ కమిటీ చైర్మన్ బాలేరావు ఉత్తమ్ విడిసి కమిటీ సభ్యులు. కలెక్టర్ ను సన్మానించి ప్రసిద్ధి వినాయకుని ప్రతిమను బహుకరించార.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ నగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నప్రసాదవితరణ కార్యక్రమంకి ముఖ్య అతిథి ఎమ్మెల్యే దంపతులు



(లోకల్ గైడ్ మహబూబాబాద్)మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ నగర్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా భక్తులు నిర్వహించారు,ఎంతో భక్తి శ్రద్ధలతో పూజ చేశారు. పూజ కార్యక్రమం తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మండల ఎస్టీ సెల్ వర్కింగ్ అధ్యక్షులు అజ్మీర రమేష్ , మండల ఓబీసీ ప్రెసిడెంట్ చిట్ల సంపత్, లావుడియా వెంకన్న ,అజ్మీర రాజు ,అజ్మీర దీప్ల . అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరికీ గణనాధుని ఆశీస్సులు ఉండాలని ఎల్లవేళలా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు,టిపిసిసి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసముద్రం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుభాష్ రెడ్డి బోళ్ల కటయ్య బొల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య భర్తల మృతదేహాలు లభ్యం



గద్వాల, లోకల్ గైడ్ :మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామ శివారులో గల రిజర్వాయర్ లో అదే గ్రామానికి చెందిన భార్య భర్తలు బోయరాముడు, సంధ్య లు గల్లంతైన విషయం పాఠకులకు తెలిసిందే. జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా అధికారులు, అగ్నిమాపక సిబ్బంది రెండు రోజులపాటు గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు గురువారం తాటికుంట రిజర్వాయర్ లో భార్యాభర్తల మృతదేహాలు లభ్యమైనట్లు జిల్లా అధికారులు తెలిపారు. చేపల వేటకు వెళ్లిన భార్యాభర్తలు ప్రమాదవశాత్తు



రిజర్వాయర్లో పడి మృతి చెందినట్లు అధికారులు అను మానిస్తున్నారు. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు రిజర్వాయర్ లో బోట్ల తో గాలింపు చర్యలు చేపట్టిన మృతదేహాలు లభ్యం కాకపోవడంతో రాత్రి వెనుతిరిగి వెళ్లారు. గురువారం మృతదేహాలు బయటకు తేలడంతో అధికారులు గుర్తించి వాటిని బయటకు తీశారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఉద్యోగుల సేవలు ప్రజలకు గుర్తుండాలి



గట్టు, లోకల్ గైడ్ :ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తాము అందించిచే సేవలు ప్రజలకు గుర్తుండి పోయేలా ఉండాలని మాజీ ఎమ్పీపీ విజయకుమార్ సూచించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గత 10 సంవత్సరాల కాలంగా సీ సీ లు గా ఏ పీ ఎమ్ లుగా విధులు నిర్వహించిన జయాకర్, రామకృష్ణ, సుదర్శన్ లకు ఇటీవల వివిధ మండలాలకు బదిలీలు జరిగాయి. ఈ క్రమంలో గురువారం వారికి ఐ కే పి కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై వారిని పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవాలాందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎం పీ డీ ఓ చిన్నయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటేశ్వరి, కార్యదర్శి మహేశ్వరమ్మ, సీ సీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# గణ నాయకునికి మాజీ జడ్పీటీసీ పూజలు



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన గణ నాయకునికి గురువారం మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల పూజలు నిర్వహించారు. గణపతి పూజలను యువకులు ప్రశాంతంగా, భక్తి, శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఆమెకు ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన భద్రాచలం దేవస్థానం ఈవో మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం దేవస్థానం నూతన ఈవో దామోదర రావుని దేవస్థానం కార్యాలయంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, ఎం కిషన్ రావు, తెల్లాకి శ్రీనివాస్ రావు తదితరులు కలిసి నూతన ఈవో దామోదర్ రావుని శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని చేతికి అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ సిటిజన్స్ అయిన మాకు స్వామివారి శీఘ్రదర్శనం చేసుకునేలా అనుమతించాలని కోరారు.దానికి ఈవో దామోదర్ రావు అంగీకరించారు. ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఈవోకి మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ నర్సింగ్ గ్రేడ్ 2 అధికారులకు ఘన సన్మానం..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదోన్నతితో భాగంగా నర్సింగ్ గ్రేడ్ 2 ఆఫీసర్లుగా నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి పదోన్నతి పై వచ్చిన డిప్యూటీ నర్సింగ్ సూపరైంట్ గ్రేడ్ 2 మంజుల, పార్వ సుమన్ లకు గురువారం నాడు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో పూలమాలలు, బొకేలు,శాలువాలతో జిల్లా నర్సింగ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు జానక దేవి కార్యదర్శి జోసెఫ్ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్చార్జ్ పి. రాజు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి కేవలంవృత్తి మాత్రమే కాకుండా మానవత్వం సేవా భావం అంకితభావంతో రోగులకు సేవ చేసిన నాడే నిజమైనగుర్తింపు వస్తుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నర్సింగ్ అధికారులు సేవలందించి పదోన్నతిపై ఇక్కడికి రావడం అభినందనీయమని అన్నారు.వీరి సేవలు, అనుభవంతో కూడిన ఆరోగ్య సూచనలు ఈ ప్రాంత ప్రజలకు వినియోగించాలనికోరారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధికారులు ఎం ఆనంద్ కుమార్, మహేష్,సురేష్, కృష్ణవేణి, జ్ఞానేశ్వరి, శ్వేత, పుష్పలత,సువేద, కవిత లు పాల్గొన్నారు

# హాస్పిటల్ కార్మికుల వేతనాల చెల్లింపులో అధికారుల విఫలం

### కాంట్రాక్టర్ దోపిడీకి గురైన కార్మికులువేతనాలు చెల్లించకపోతే అధికారులను కాంట్రాక్టర్ ను లేబర్ కోర్టు లో దోషులుగా నిలబెడతాంసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పోదిల రామయ్య



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్దతిన పనిచేస్తున్న కార్మికులకు వేతనాల చెల్లింపులో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని దానికి తోడు కాంట్రాక్టర్ కూడా పలాయనం చిత్తగించాడని వేతనాల చెల్లింపులలో కార్మికులను మోసం చేసిన అధికారులను కాంట్రాక్టర్ను లేబర్ కోర్టులో దోషులుగా నిలబెడతామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పోదిల రామయ్య అధికారులను హెచ్చరించారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో కార్మికుల వేతనాల చెల్లింపులపై జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ ఉషారాణి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో గతంలో ఎస్ ఎస్ కన్సల్టెంట్ కింద పనిచేసిన 22 మంది కార్మికులకు వేతనాలు చెల్లించకుండా పిఎఫ్ చెల్లించకుండా కార్మికులకు మాయమాటలు చెప్పి వారిని మోసం చేశాడని దీనికి అధికారులు కూడా వంత పాడారని ఆయన అన్నారు.. అక్టోబర్ నవంబర్ నెల జీతాలకు సంబంధించి అదేవిధంగా ఐదు సంవత్సరాల పిఎఫ్ డబ్బులకు సంబంధించి అధికారులు దగ్గర ఎలాంటి సమాచారం లేదని ఇది ఏమని అడిగితే డిఎంఏ దగ్గర తెలుసుకోండి లేదంటే లేబర్ కోర్టుకు వెళ్లండని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని కార్మికులను మోసం చేసిన వారిని తప్పకుండా లేబర్ కోర్టు మెట్లు ఎక్కిస్తామని ఆయన అన్నారు.. కార్మికులకు ఇవ్వాల్సిన 16,500 జీతానికి గాను కేవలం 11 వేల రూపాయలు ఇవ్వడంతో జిల్లాకు చెల్లిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన అన్నారు.. దానిచేంచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు చేసిన కష్టానికి ప్రతిఫలం ఇవ్వకపోతే కార్మికులు ఏ విధంగా జీవిస్తారని ఆయన అన్నారు.. నెలకు లక్షల లక్షల రూపాయలు జీతాలు తీసుకుని అధికారులు కార్మికుల విషయానికొస్తే వివక్షత పాటిస్తున్నారని ఆయన అన్నారు.. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు రావలసిన రెండు నెల వేతనాలు వెంటనే చెల్లించాలని లేదంటే అధికారులను కాంట్రాక్టర్ ను లేబర్ కోర్టు మెట్లు ఎక్కిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణమ్మ కృష్ణమ్మ వెంకటమ్మ రేణుక రాజు గౌడు శేఖర్ ఆంజనేయులు అలీ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల నియంత్రణలో ఆర్.శ్రీనివాసులు సేవలు అభినందనీయం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్:జిల్లా నాగర్ కర్నూల్ డివిజన్ పరిధిలో ఎంపీఎచ్ఈఓ అసిస్టెంట్ మలేరియా అధికారిగా కర్తవ్యాలు నిర్వర్తించిన ఆర్. శ్రీనివాసులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పదవికి ప్రమోషన్ పొంది వనపర్తి జిల్లాకు బదిలీ అవుతుండగా, బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీఎచ్ఈఓగా పనిచేసిన అధికారి వై శ్రీనివాసులు ప్రమోషన్ పై నాగర్ కర్నూల్ డివిజన్కి వచ్చిన సందర్భంగా డిప్యూటీ డి.ఎమ్.ఎచ్. ఓ. కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి కర్తవ్య నిబద్ధతతో, క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేస్తే ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా చేరతాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆరోగ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకం. ప్రజల్లో నమ్మకం పెంపొందించగలిగితేనే ఆరోగ్య శాఖ ప్రతిష్ఠ మరింత బలపడుతుంది. శ్రీనివాసులు మలేరియా, డెంగ్యూ నియంత్రణలో విశేష కృషి చేసి,మన జిల్లాలో మంచి ఫలితాలు సాధించారు. వనపర్తి జిల్లాలో కొత్త బాధ్యతల్లో కూడా అదే విధమైన క్రమశిక్షణ, నిబద్ధతతో మరింత ప్రతిష్ఠను తెచ్చిపెడతారని నమ్ముతున్నాం. అలాగే, బొప్పల్లి పి.హెచ్.సి నుండి ప్రమోషన్పై నాగర్ కర్నూల్ డివిజన్లో సి.ఎచ్.ఓ. గా చేరిన వై శ్రీనివాసులు కి శుభాకాంక్షలు తెలియచేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి. ఉద్యోగులందరూ ఒకే బృందంలా పనిచేస్తూ ముందుకు సాగితేనే ఆరోగ్య పథకాలు విజయవంతం అవుతాయి. ప్రజల ఆరోగ్యం కాపాడటం మన అందరి ప్రథమ కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ డి.ఎమ్.%ఓ%హెచ్.ఓ. డా. వెంకట్ దాస్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. శ్రీనివాసులు నిబద్ధతతో కృషి చేసి మంచి ఫలితాలు సాధించారు. వనపర్తి జిల్లాలో కూడా అదే తపనతో ప్రజలకు సేవలందిస్తారని విశ్వసిస్తున్నాం. ఇక మన డివిజన్లో సి.ఎచ్.ఓ. గా చేరిన వై శ్రీనివాసులు కూడా ఇక్కడి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్య సిబ్బందితో సమన్వయంతో కృషి చేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతమవుతాయి" అన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్.ఈ. ఓ నర్సింహ, ఆఫ్తలమిక్ ఆఫీసర్ బాలాజీ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, టి హబ్ మేనేజర్ గౌస్, కళ్యాణ్, రమేష్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్ లు , కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి తరలి రండి

### ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ఎమ్మెల్యేలదే

### రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలి

### జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు : లోకల్ గైడ్ :మాలలకు దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 99 ని వెంటనే రద్దు చేసి, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 99 జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ పిలుపుమేరకు ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో గురువారం జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ,రోస్టర్ విధానంతో మాల దాని అనుబంధ కులాల విద్యార్థులు విద్యా, ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,మాల విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారిందని,మాలల ఉనికికే ప్రమాదంగా మారిన జీవో నెంబర్ 99 ని ప్రభుత్వం వెంటనే సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించేలా జీవో ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 పాపం రాష్ట్రంలోనే 119 మంది ఎమ్మెల్యేల దేనని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని, దానిలో భాగంగా జిల్లాలో ఐదు నియోజకవర్గ కేంద్రాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని,ఈ కార్యక్రమానికి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ కార్యదర్శి అబ్బూరి సునీల్ కుమార్, నాయకులు పిల్లి సుందరం, మల్లిపెద్ది కమలాకర్, చెన్నమల్ల రామకృష్ణ, మేడిపల్లి బాబురావు, గుడిపల్లి శ్రీనివాస్, కర్రపూడి సుందర్ పాల్, బియ్యని ప్రభుదాస్, రాసమల్ల నరసయ్య, ఉండేటి దేవరాజ్, సోమందుల దాస్ తదితరులు పాల్గొన్నారు.

## దయగల దయాకర్ అన్నకు అరుదైన గౌరవం



ఖమ్మం : లోకల్ గైడ్ :పొంగులేటి శీనన్న రాజకీయ ప్రస్థానంలో దయాకర్ రెడ్డి ప్రస్థానం ఎవరికి తెలియనిది కాదని, జిల్లాలో ఒక్కడిగా, ఒంటరిగా రాజకీయ అడుగులు మొదలెట్టిన నాటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అఖండమైన కార్యకర్తల ఆత్మీయత మొదలు శీనన్న పై కుట్రలు కుతంత్రాలతో ఒంటరిని చేసిన శూన్యం వరకు అన్ని తానే వ్యవహరించిన ఓ శక్తి దయాకర్ అన్నని, రాజకీయ ఎత్తుగడలకు పొంగులేటి శీనన్న అభిమానులు ఒక్కొక్కరిని ఒంటరిని చేయాలనుకున్న ప్రతిపన్నాగానికి, శీనన్న ఆదేశాల మేరకు అందరికీ అండగా నిలిచింది దయన్న మాత్రమే నన్నారు. అధికార అహంకారంతో మంత్రదండం చేతిలో ఉంది కదా అని పీడియాక్ట్ కేసుల నుండి చిల్లర కేసుల బనాయించిన ప్రతి కక్ష సాధింపుకు ప్రతి చర్యగా శీనన్న దళానికి అధినేతగా అందరి ఆత్మీయుడిగా శీనన్న అభిమానుల అనుమానాల భాగోగులు చూసుకున్నాడని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను మాట కట్టుకున్న శీనన్నకు శూన్యమైన రాజకీయాల్లోకి నెట్టి కుట్ర నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంలో శీనన్న కలలను ప్రతికలకు రాసుకేతుగా పనిచేశారు. శీనన్నను మంత్రి హోదా వచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు అత్యంత సన్నిహితుడిగా క్యాబినెట్ మంత్రిగా నిలిచారన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

## -35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం) విచ్చేసి, శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలలతో పాటు జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు (శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం) సాంప్రదాయ బద్దంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం బిల్డర్, సోషల్ వర్కర్ తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య మీనా హరిహరన్ మాట్లాడుతూ..గురువు అనేది సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి. తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే. గురువు తన శిష్యుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగిస్తారు. క్రమశిక్షణ, మానవతా విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందించి వారి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తారు అని అన్నారు. అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయన రాజకీయవేత్తగా, తత్వవేత్త గా, రాజనీతిజ్ఞుడిగా, రచయితగా, విద్యావేత్తగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం యువ అధ్యా పకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు, బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జి.వి.రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పలు గణపతి పూజలలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు



లోకల్ గైడ్ తెలంగాణ (కేసముద్రం మున్సిపాలిటీ): కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడు, అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ది వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వక్రతుండుని వద్దకు భక్తుల ఆహ్వానం మేరకు ఆయా వినాయకుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ... నాపై అభిమానంతో మీరు నన్ను ఆహ్వానించి గణపతి పూజలో పాల్గొనేలా నాకు అదృష్టం కల్పించిన మీకు మీ గ్రామ ప్రజలకు ఆ గణనాధుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల భక్తులు మాట్లాడుతూ.. మేము పిలవగానే మాపై ప్రేమతో వచ్చి విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆ విశదంతుని కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ఉంటాయని కోరుకుంటూ సమ్మి గౌడ్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లింగాల సర్వయ్య, వనజ, ఎర్రం శెట్టి మల్లేశం, ఎర్రం వెంకన్న,లింగాల ప్రశాంత్,సతీష్, నిఖిల్ అఖిల్,కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, లకావత్ సుర్మానాయక్ లాలు, భుక్యా శ్రీనివాస్ నాయక్,బానోత్ అమీలాల్,బానోత్ రాజు, భూక్యా అశోక్, మాలోత్ భాస్కర్, లకావత్ మనోజ్, మాలోత్ బాలు, లకావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## వినాయక నవరాత్రుల సందర్భంగా ఆశ్రి సొసైటీ

-ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో 41 నిరుపేద కుటుంబాలకు రూ.96,000 విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 16 ఏళ్లుగా ఆశ్రి సొసైటీ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రశంసించారు. వినాయక నవరాత్రులు కేవలం పండుగ మాత్రమే కాకుండా సేవా భావనను పంచే సమయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రి సొసైటీ ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదగిరి, రత్నం, పుండరికం, తదితరులు పాల్గొన్నారు.

## జేపీ దర్గాను దర్శించుకున్న లోకల్ గైడ్ రిపోర్టర్లు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొత్తూరు మండల పరిధిలో ని జహంగీర్ పీర్ దర్గాను గురువారం నియోజకవర్గం కు చెందిన లోకల్ గైడ్ దినపత్రిక విలేకరులు దర్శించుకున్నారు. దర్గాను దర్శించుకున్న వారిలో షాద్నగర్ యాప్స్ మేనేజర్ శ్రీనివాస్, షాద్నగర్ లోకల్ గైడ్ రిపోర్టర్ నరేందర్ నాయక్, కేశంపేట లోకల్ గైడ్ రిపోర్టర్ భాస్కర్ నాయక్ ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బారతీయ జనతా పార్టీ సత్తా చాటాలి

- రాష్ట్ర నాయకులు జలగం రంజిత్ రావు



వరంగల్ ( లోకల్ గైడ్ ): స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండల కార్యశాల గురువారం రోజున మండలంలోని ఇల్లంద గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు , స్థానిక సంస్థల మండల ప్రభారి జలగం రంజిత్ రావు హాజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక విఫలమైనదని ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చురుగ్గా ప్రజలతో కలిసి పనిచేసి పార్టీ గెలుపు కోసం పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అవసరమైన మనోబలాన్ని ఇవ్వడం కోసం వారికి సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బూడిద రమేష్ రాష్ట్ర నాయకులు పంజా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం. జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి. జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సంపత్ రెడ్డి. జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము. మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాయకురవు కుమారస్వామి. మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య. మాజీ పట్టణ అధ్యక్షుల పెద్దూరి రాజు,మండల ఉపాధ్యక్షులు శ్రీరాముల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు సాంబయ్య. శ్రీనివాస్. యువ మోర్చా అధ్యక్షులు మహిళా మోర్చా అధ్యక్షురాలు జిల్లా, మండల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



కామారెడ్డి (ఎల్లారెడ్డి ),లోకల్ గైడ్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న పంటలు, పంటపొలాలు, రహదారులు, ప్రాజెక్టులను పరిశీలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలంలో పర్యటించారు.సీఎం రేవంత్ రెడ్డి ముందుగా లింగంపేట్ మండలం లింగంపల్లి ఖుర్ద్ వంతెన (కె కె వై హైవే) ను సందర్శించి, అక్కడ తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సీఎం బుర్ గిద్ద సంద నష్టపోయిన రైతు పొలాలను పరిశీలించి, మహిళా రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై రైతుల సమస్యలు విని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో సహాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.తర్వాత సీఎం రేవంత్ రెడ్డి వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, పంటలు, చెరువులు, వాగుల పరిస్థితిని ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ మొత్తం పరిస్థితిని సీఎం మరియు మంత్రులకు వివరించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, వరదల సమయంలో జిల్లా అధికారుల కృషి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరదల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల రక్షణకు కావలసిన అన్ని వనరులను అందజేశారని తెలిపారు. 103 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టు కూడా కలెక్టర్, %ాలు% ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా ఆర్మీతో %ు% డిఎస్పీ , కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే మదన్ మోహన్ బృందం కృషితో కాపాడుకుందని ఆయన పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక నిధుల ప్యాకేజీ మంజూరు చేసి దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, పౌలిక వసతులు పునరుద్ధరించాలని సీఎం ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత 100 ఏళ్లలో ఇంతటి భారీ వర్షాలు, వరదలు ఎప్పుడూ ఎల్లారెడ్డిలో చూడలేదని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రాత్రింబవళ్లు శ్రమించి ప్రజలను రక్షించారని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడారని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ కి, ఎల్లారెడ్డి నియోజకవర్గం %ు% కామారెడ్డి జిల్లా ప్రభుత్వ అధికారులందరికీ సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బి . మహేష్ కుమార్ గౌడ్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లబ్ధిదారుల అనుమతితోనే పశువుల కొనుగోలు చేపట్టాలి

ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా భీమా సౌకర్యం కల్పించాలి

పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు

ఇందిరా మహిళ డెయిరీ టీం సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్ని దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం జిల్లా,మధిర : లోకల్ గైడ్ :ఇందిరా మహిళ డైరీ లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గంలో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు. పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూనిట్ ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు మండల రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా ఇంటింటికి కరపత్రాల పంపిణీ

నిర్దవెల్లి గ్రామంలో 131,132 బూతులలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆకుల గోపాల్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ ముఖ్య అతిథులుగా కేశంపేట మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ కంచుకోట మహేష్ బిజెపి మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్




లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో బూత్ లలో భారతీయ జనతా పార్టీ కేశంపేట నాయకులు కరపత్రాల పంపిణీ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ఎంపీటీసీ, సర్పంచులను కచ్చితంగా గెలిచే దిశగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. గ్రామాలలో కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల పైన ప్రజలు నమ్మకం కోల్పోయారు. ఈ రెండు పార్టీల పాలన చూసి, భారతీయ జనతా పార్టీ పై ప్రజలు నిండు విశ్వాసంతో ఉండి నరేంద్ర మోడీ ని ఆదరిస్తున్న విషయం గుర్తుంచుకొని కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఢిల్లీ నాగేష్ , దిద్దెల పోచయ్య , ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు సిల్వేరు లింగయ్య,కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కల్లకోల తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా, భారతీయ జనతా పార్టీ బూత్ సెక్రెటరీ పాలెం మురళి, శేఖరప్ప, వజ్రాలింగం, వెంకటయ్య ,సాయి కుమార్ ,బాలస్వామి, శేఖర్,శ్రీశైలం,మల్లేష్,శేఖర్ , ఆకుల శ్రీశైలం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో గణేశ్ ఉత్సవాలలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ గుల్మోహర్ పార్క్ కాలనీ, నేతాజీనగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మారబోయిన రవి యాదవ్ బొజ్జ గణపతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఉత్సవ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్థానికులు గణేశ్ ఉత్సవాలు సామాజిక సౌహార్ధానికి వేదికవుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## వినాయక నిమజ్జనం ఊరేగింపులో పోలీసుల దాడి



అశ్వారావుపేట : లోకల్ గైడ్ :పట్టణంలో సోమవారం జరిగిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో ఓ డీజే వ్యాన్ డ్రైవర్ పై సీఐ పింగలి నాగరాజు రెడ్డి పిడిగుద్దులు కురిపించడం, యువకులను వార్నింగ్ ఇచ్చిన వీడియోలు సంచలనంగా మారాయి. పేరాయిగూడెం లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం నిమజ్జనం కోసం సోమవారం రాత్రి ఊరేగింపుగా వెళ్తుండగా జన్గాండ్ సమీపంలో ఎస్ఐ కొందరు యువకులపై చేయి చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ఆగ్రహించిన యువకులు నిష్క్రమించగా చేయి చేసుకున్నందుకు ఎస్సైను క్షమాపణ చెప్పాలని కోరినట్లు తెలుస్తుంది.



ఊరేగింపు సంత మార్కెట్ దగ్గరలో ఉండగా వచ్చిన సీఐ పింగలి నాగరాజు రెడ్డి డీజే వాహనం డ్రైవర్ పై పిడిగుద్దులతో విరుచుకుపడ్డారని, ఎస్సై ను సారి చెప్పమని అడిగింది ఎవర్రా అంటూ యువకులను బెదిరించినట్లు ఆరోపిస్తున్నారు. పదేపదే ఊరేగింపుకు అడ్డుపడి మాపై ఎందుకు దాడులు చేస్తున్నారంటూ ఊరేగింపులో పాల్గొన్న యువకులు ప్రశ్నించారని, ఊరు చివరకు చేరుకున్న ఊరేగింపు ముగిసే సమయంలో వచ్చి రాద్ధాంతం సృష్టించడం ఏంటని వేరాయిగూడెం వినాయక భక్తులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అకారణంగా దాడి చేయడమే కాకుండా దుర్భాషలాడుతూ దూషించారని, వినాయక భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. తాము దళితులమని, కులాల భావంతోనే పోలీస్ ఎస్ఐ మరియు సిఐలు తమపై దాడి చేసి మనోభావాలను కించపరచటంపై స్థానిక యువకులు దళిత సంఘాలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## పేరాయిగూడెం మాజీ సర్పంచ్ నార్లపాటి సత్యవతి కన్నుమూత



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నార్లపాటి సత్యవతి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. పేరాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు విశిష్ట సేవలందించి గుర్తింపు పొందారు. నార్లపాటి సత్యవతి భర్త నార్లపాటి రాములు రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కుమారుడు నార్లపాటి రాజశేఖర్ పత్రిక విలేకరిగా పనిచేస్తున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు మాజీ సర్పంచ్ నార్లపాటి సత్యవతి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు

## భారీ ధర పలికిన బూరుగడ్డ తండా వినాయకుడి లడ్డు

వేలం పాటలో 6,70,000 లకు దక్కించుకున్న యువ నాయకుడు రాజు నాయక్

35, 500 లకు రెండో లడ్డును దక్కించుకున్న దేవేందర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్నగర్ మండలం కడియాల కుంట తండ పరిధిలోని బూరుగడ్డ తండాలో వినాయకుడి లడ్డు భారీ ధర పలికింది. ముందు పెన్నడు లేని విధంగా బూరుగడ్డ తండకు చెందిన మూడవత్ రాజు తండ్రి మూడవత్ తేజ్య 6 లక్షల 70 వేల రూపాయలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. తండ చరిత్రలో ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి కావడంతో కమిటీ సభ్యులు తండ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదేవిధంగా లడ్డు దక్కించుకున్న రాజు నాయకుడు తండ పెద్దలు మరియు వినాయక కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ... తన యొక్క కోరికలు ఆ విఘ్నేశ్వరుడు తీర్చాలని ఎల్లవేళలా తనకు ఆ విఘ్నేశ్వరుడి అండ దండలు ఉండాలని రాజు నాయక్ అన్నారు. మరో లడ్డును నేనావత్ దేవేందర్ తండ్రి నేనావత్ గొన్య 35,500 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు తండా పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పోడు భూముల విషయంలో పీవీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

అటవీశాఖ చైర్మన్ వీరయ్యకిన్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం మామిడిగూడెం గ్రామస్తులు 62, 65 సర్వే నెంబర్గల పోడుభూములలో 95 నుండి సాగులో ఉన్నారు దుమ్ముగూడెం మండలం గట్టోరిగట్టు గ్రామస్తులు కూడా 58,59 గల సర్వే నెంబర్గల భూముల లో సాగులో ఉన్నారు ఈ సంవత్సరం చేతికి వచ్చిన పత్తి పంటలను చేతికొచ్చే కూడు మొత్తం ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బృందంతో ఐటీడీఏ పీవో గారిని కలిసి ఈ గురువారం వచ్చి గట్టోరిగట్టు గ్రామస్తుల పోడు భూములకు వచ్చి మాట్లాడతానని హామీ ఇచ్చి ఆ హామీని విస్మరించారని, పీవో ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి ఫారెస్ట్ అధికారుల పత్తి మొక్కలను మొత్తం పీకేస్తున్నారు వారి పైన చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.అనంతరం దుమ్ముగూడెం వచ్చిన అటవీశాఖ చైర్మన్ పోదెం వీరయ్య కి న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గట్టురుగట్టు మామిడిగూడెం గ్రామస్తులతో వినతి పత్రం సమర్పించారు. ఐటీడీఏ పీవో గౌతమ్ గురువారం గట్టోరుగట్టు గ్రామానికి వచ్చి జాయింట్ సర్వే చేస్తానని సోమవారం ప్రజాదర్బార్ లో హామీ ఇచ్చి ఆ హామీ నెరవేర్చే దానిలో విఫలం అయ్యారని ఐటీడీఏ పీవో పర్యటన ఆదివాసి గట్టురుగట్టు గ్రామస్తులు మామిడిగూడెం పోడు భూముల సమస్య పరిష్కరిస్తారని కోటి ఆశలతోని గిరిజన ఆదివాసి బిడ్డలు 12 గంటల వరకు ఎదురు చూశారు సీపీ గారికి ఫోన్ చేస్తే పీఓ హైదరాబాదు వెళ్తున్నారు సోమవారం వస్తాడు అని తెలియజేశారు. పత్తిరాా దాదా అనేది ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హైదరాబాద్ వెళ్లడం అనేది ఇచ్చిన మాట తప్పినట్లే 95 నుంచి గట్టురుగట్టు గ్రామస్తులు పోడు సాగులో దానిమీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు గట్టురుగట్టు గ్రామస్తులకు కొంతమందికి పట్టాలు వచ్చాయి కానీ వారి తోటి వారికి పట్టాలు రాలేదని ఫారెస్ట్ అధికారులు ఇప్పుడు ఆ భూమిలో మొక్కలు పెట్టాలని చెప్పి దాడులు చేస్తూ గట్టురుగట్టు గ్రామస్తులు వేసుకున్న పంటలు మొత్తం కూడా నాశనం చేశారు అట్లాగే మామిడిగూడెం గిరిజన ఆదివాసి ఏడుగురు మహిళలను జైలులో ఏక్కించుకొని అక్రమ కేసులు పెట్టి వారిని జైల్లో నిర్బంధానికి గురి చేశారు ఇప్పటికీ 15 రోజులు అవుతా ఉన్నా వారిపైన ఎటువంటి సమాచారం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో 58,59 సర్వేనెంబర్ గల భూమిని గట్టురుగట్టు గ్రామస్తులకు ఇప్పించాలని 2009 లో ఫారెస్ట్ అధికారులే గట్టోరుగట్టు గ్రామస్తులకు పోడు భూమిని కొలిచి సహపట్టాలు పెట్టించి ఇవ్వాలని వారికి పట్టాలు కూడా ఇష్యూ అయ్యాయని కాబట్టి వారి భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు రాకుండా పీవో చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేశారు.



## ఎం ఆర్ పి ధరలకంటే అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్, సీడ్స్ యజమాని పై కేసు నమోదు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు యూరియాను విక్రయించినా, పక్కదారి పట్టించినా,ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ హెచ్చరిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(( లోకల్ గైడ్) అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా,నల్గొండ మండలం, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని,ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లిగూడెం కు చెందిన దాసరి బిక్షంలు బస్తా యూరియా 266/ రూపాయల ఎంఆర్ పి ధరకు బదులుగా, 350/- రూపాయలకు కొనుగొలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు,మరికొంతమంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి యూరియాను సరఫరా చేస్తుండటం, అంతేగాక ,ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులందరికీ యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటుండగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నందుకుగాను పై ముగ్గురిపై బి ఎన్ ఎస్ ఆక్ట్ (భారతీయ న్యాయ సంహిత),సెక్షన్ 318 (4) , నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్-7 మరియు ఎరువుల నియంత్రణ ఆర్డర్ చట్టం-1957 ,సెక్షన్19 ,తదితర చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారుయూరియాను అధిక ధరలకు విక్రయించడం, పక్కదారి పట్టించడం, అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలకు ఎవరు పాల్పడినా సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని,అవసరమైతే పి డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు

## సంపూర్ణ చంద్రగ్రహణం ఆదివారం రాత్రి, గర్భిణులు తప్పక పాటించవలసిన జాగ్రత్తలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సెప్టెంబర్ 7వ తేదీన ఆదివారం రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై, అర్ధరాత్రి 1.26 గంటలకు ముగిసేలా సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించ నుంది. సుమారు 3 గంటల 30 నిమిషాలపాటు కొనసాగే ఈ గ్రహణ సమయంలో ఆధ్యాత్మికంగా, శాస్త్రీయంగా పలు సూచనలు మన పెద్దలు, పండితులు చెబుతూ వస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు తప్పనిసరిగా పాటించ వలసిన ఆచారాలు, జాగ్రత్తలు ఉన్నాయి. గర్భిణు లు పాటించవలసిన సూచనలు, దర్భలు (గరిక) గర్భిణులు తమ దగ్గర ఉంచుకోవాలి. నిద్రించే మంచం దగ్గర కూడా దర్భలు ఉంచితే శుభం అని భావిస్తారు. గ్రహణం పూర్తైన తర్వాత తప్పనిసరిగా తలస్నానం చేసి శుద్ధి చేసుకోవాలి. గ్రహణం ప్రారంభానికి ముందే, అంటే సాయంత్రం 6 గంటలలోపు భోజనం పూర్తి చేసుకోవాలి.ఆహార పదార్థాలు, పాలు, నీరు, పూజా గదిలోని వస్తువులన్నిటికీ దర్భలు ఉంచి కప్పి పెట్టాలి. గ్రహణ సమయంలో నిద్రపోకుండా భక్తి భావంతో జపం, పఠనం, ప్రార్థన చేయడం శ్రేయస్కరం.గ్రహణం ముగిసిన తర్వాత ఇల్లు, పూజాగది శుభ్రపరచి దీపం వెలిగించి ప్రార్థన చేయాలి. “ఇతరులు పాటించవలసిన ఆచారాలు”గ్రహణ సమయంలో బయట తిరగకుండా, భోజనం చేయకుండా ఉండాలి. పండితుల సూచన మేరకు జపం, హోమం, ప్రార్థనలు చేయడం శ్రేయస్కరం. గ్రహణం అనంతరం ఇంట్లో గోమయం లేదా గంగాజలం తో శుద్ధి చేయడం ఆచారంగా ఉంది. మన సంప్రదాయాల ప్రకారం గ్రహణ సమయంలో జాగ్రత్తలు పాటించడం, శుద్ధి ఆచరించడం శుభప్రదమని నమ్ముతారు.

## టీడబ్ల్యూజేఎఫ్ న్యాయ సలహాదారులుగా ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ డివిజన్ న్యాయ సలహాదారుగా, ప్రముఖ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ వ్యవహరిస్తారనని టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ అధ్యక్ష కార్యదర్శులు జే. రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డిలు తెలిపారు. గురువారం జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ డివిజన్ సభలో ఈ అంశాన్ని వారు మీడియా ప్రతినిధులకు సంఘం సభ్యులకు వెల్లడించారు. జర్నలిస్టులకు వెన్నుదన్నుగా అనేక సందర్భాల్లో న్యాయ సలహాలు, సూచనలు అందజేస్తూ తన వంతు సామాజిక దృక్పథంతో వ్యవహరిస్తున్న కంచి రాజగోపాల్ న్యాయ సలహాదారుగా ఉంటారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు వృత్తిరీత్యా అనేక సందర్భాల్లో అనేక వార్తల సేకరణలో ముందుకు సాగే దశలో వృత్తిపరమైన ఇబ్బందులు, న్యాయ సమస్యలు ఎదురవుతూ ఉంటాయని అయితే వీటిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గురువారం జేపీ దర్గాలో జరిగిన సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు ఈ విషయం తెలియజేశారు. జర్నలిస్టులకు తన వంతు న్యాయ సూచనలు సలహాలు అందించడానికి తను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా కంచి రాజగోపాల్ కు పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, జిల్లా సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు..

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

లక్షా పదహారు వేలకు మొదటి లడ్డు దక్కించుకున్న పాతూరి బ్రహ్మయ్య , 86 వేలకు రెండవ లడ్డు దక్కించుకున్న పాతూరి సత్యనారాయణ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పౌల్ట్రీ రైతులు గత 40 సంవత్సరాలుగా ఎంపీ శేషయ్య, నాగరత్నమ్మ కమ్యూనిటీ హాల్ లో వినాయక చవితి కుటుంబ సభ్యులతో జరుపుకోవటం ఆనవాయితీ. నిత్య అన్నదానం ఇక్కడ ప్రత్యేకత. పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట కార్యదర్శి పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ఎంపి శేషయ్య నగర్ వినాయక సేవా సమితి సభ్యులు నారాత్రి ఉత్సవాలు ఆఖరి రోజు లడ్డు వేలం నిర్వహించారు.. ఈ వేలం లో మొదటి లడ్డు ను పాతూరి బ్రహ్మయ్య లక్షా పదహారు వేలకు, రెండవ లడ్డు ను పాతూరి సత్యనారాయణ 86 వేలకు దక్కించుకున్నారు.. వీరి ఇరువురిని సల్వాలతో సన్మానించి లడ్డూలను అందచేసిన పాతూరి వెంకటరావు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు సబ్యులు గుదే వసంతరావు, మలినేని శ్రీను, బానురి శ్రావణ్, సురేష్, ఎర్రగుంట్ల శ్రీను , పూర్ణ, కోటేశ్వర రావు, నాగేశ్వర రావు, మక్కాపాటి మల్లేశ్వర రావు, మలినేని సాంబశివ రావు, గుదే మస్తాన్ రావు, నాగార్జున, మనీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## పటేల్ పట్వారి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాసేవ చేశా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

సుద్దపూసలు, సత్య హరిచంద్రులు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసు

మీరు సర్పంచ్ కాక మునుపు మీ ఆస్తులు ఎన్ని, నేడు ఎమ్మెల్యేగా అయ్యాక ఆస్తులు ఎన్ని ?

మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి మీకు ఇష్టమైన సంస్థతో దర్యాప్తు చేయించండి

నేను ఎమ్మెల్యే కాకముందుకే నా కుమారులకు హైదరాబాద్ లో ఇండ్లు, కార్లు ఉన్నాయి

నేను రాజకీయాల్లోకి వచ్చాక నా వారసత్వ భూమిని అమ్ముకున్న

నేను ఇప్పటివరకు ఏ ఒక్కరి నుంచి కూడా ఒక్క పైసల లంచం తీసుకోలే

దేవుళ్ల పాదాలపై చేతులు పెట్టి మీ ఆస్తులు, నా ఆస్తులు ప్రజలకు తెలుపుదాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సవాలు విసిరిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడంపై తీవ్రస్థాయిలో మండిపాటు

నియోజకవర్గంలో ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసని చురకలు

అభివృద్ధిపై ఆధారాలతో సహా చూయించేందుకు మేము సిద్ధం అంటూ ఘాటు వాఖ్యలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై షాద్ నగర్ లో ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపితే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇష్టానుసారంగా మాట్లాడాలని, అర్థరహిత ఆరోపణలు చేశారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుద్ద పూసలు, సత్య హరిచంద్రులు అని వల్లించిన ఆయన సుద్దపూసలు, సత్య హరిచంద్ర లో ఎవరనే విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని చురకలంటించారు. పటేల్ పట్వారి స్థాయి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాసేవ చేశానని, ఏనాడు కూడా ఓ వ్యక్తి వద్ద కానీ, ఓ అధికారి వద్ద కానీ ఒక్క పైసా లంచం తీసుకోలేదని, ఒకవేళ నేను లంచం తీసుకున్నట్లు మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. మీరు సర్పంచ్ కాక మునుపు మీ ఆస్తులు ఎన్నో? మీరు ఎమ్మెల్యే అయ్యాక ఆస్తులు ఎన్నో ? ప్రజలకు తెలుపాలని, నేను ఎమ్మెల్యే కాక ముందుకు నా ఆస్తులు ఎన్నో నేను ఎమ్మెల్యే అయ్యాక ఉన్న ఆస్తులు ఏమిటో ప్రజలకు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మీరే అధికారంలో ఉన్నారు కాబట్టి మీకు నచ్చిన సంస్థ ద్వారా మీ ఆస్తులు, నా ఆస్తులపై దర్యాప్తు చేయించి నియోజకవర్గ ప్రజలకు తెలుపాలని ఎమ్మెల్యేను కోరారు. నేను రాజకీయాల్లోకి వచ్చాక నా వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని సైతం అమ్ముకున్నానని వాపోయారు. నేను ఎమ్మెల్యే కాక ముందుకే నా కుమారులకు హైదరాబాదులో ఇండ్లు ఉన్నాయని, కార్లు ఉన్నాయని ఆ విషయం చాలామంది ప్రజలకు వివరించారు. పదేపదే అక్రమాస్తులు సంపాదించారని, కమిషన్లు తీసుకున్నారని ఆరోపిస్తున్న ఎమ్మెల్యే ఆరోపణలలో నిరూపించాలని , దేవుళ్ళ పాదాలపై ప్రమాణం చేసి ఇరువురం కూడా తమ ఆస్తులను ప్రజలకు తెలుపుదామని సూచించారు. నేను ఎమ్మెల్యే అయ్యాక గుంట భూమి కూడా కొనుగోలు చేయలేదని, నా పేరు మీద ఉన్న కారు సైతం లోన్ ద్వారా తీసుకున్నానని , నా ఆస్తులు వివరాలు, కార్ల వివరాలు బహిరంగపరిచేందుకు సిద్ధంగా ఉన్నానాని చెప్పారు. నేను నేడు ప్రెస్ మీట్ పెట్టిన స్థలం కూడా ఎమ్మెల్యే కాకమునుపే నా కుమారులు కొనుగోలు చేశారని వివరించారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధిని చర్చించేందుకు ఆధారాలతో సహా సిద్దంగా ఉన్నామని, సమయం వచ్చినప్పుడు ప్రజలందరికీ వివరిస్తామని చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పార్టీ అధ్యక్షులు నటరాజ్, శ్రీధర్ రెడ్డి, మెండే కృష్ణ, మురళీధర్ రెడ్డి, పద్మా రెడ్డి, లక్ష్మణ్ నాయక్, హాఫీజ్, నాయకులు రాజరమేశ్వర్ రెడ్డి, గోవిందు అశోక్, రెడ్డి నర్సింలు, ప్రేమ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత..

అనిరుధ్ రెడ్డికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి

అనిరుధ్ రెడ్డి పనితీరుపై ప్రశంసలు కురిపించిన మంత్రి

జడ్చర్లలో అగ్నిమాపక కేంద్ర భవనం,

సెట్విన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన శ్రీహరి



జడ్చర్ల/మిడ్జిల్ సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్): తాను రాష్ట్ర మంత్రి కావాలని అందరికంటే ముందుగా కోరుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి తాను మంత్రి అయితే తన శాఖలకు సంబంధించిన నిధుల్లో ముందుగా జడ్చర్లకు ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చానని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారంగానే తన శాఖలకు సంబంధించిన పనుల్లో జడ్చర్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు..జడ్చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సెట్విన్ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని గురువారం మంత్రి శ్రహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగానే మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముదిరాజు బిడ్డ శ్రీహరి గారికి మంత్రి పదవి రావాలని మొదటగా ఆడిగిన వ్యక్తి నా సోదరుడు అనిరుద్ రెడ్డేనని గుర్తు చేశారు. తనకు కేటాయించిన నాలుగు శాఖలలో జడ్చర్ల నియోజకవర్గానికి ఏ శాఖ నుంచి నిధులు కావాలన్నా పూర్తిస్థాయిలో కేటాయిస్తానని చెప్పారు. తన సొంత నియోజకవర్గం మక్తల్ వెళ్లాలంటే జడ్చర్ల మీదుగా వెళ్లాలని, అందుకే మొదటగా జడ్చర్ల నియోజకవర్గానికే పూర్తిస్థాయి నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. “యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ముందడుగు వేస్తోంది. ఈ శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు టెక్నికల్ స్కిల్స్, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి. జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వందలాది నిరుద్యోగులకు ఆశాకిరణంగా నిలుస్తుంది” అని అభిప్రాయపడ్డారు. దేశంలోనే తొలిసారిగా చేపలు పట్టే కులానికి చెందిన వ్యక్తికి చేపల శాఖ వచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపపిల్లలను తక్కువగా వదిలి ఎక్కువ వదిలినట్లు లెక్కలు రాసుకొనేవారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం ఈ పనిని పారదర్శకంగా చేపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 42 వేల చెరువుల్లో వదలడానికి అవసరమైన రూ.123 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే మంజూరు చేసారని తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువుల్లో ఈ ఏడాది 82 కోట్ల చేప పిల్లల్ని వదలనున్నట్లు మంత్రి వెల్లడించారు. తర్వాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ,“జడ్చర్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యం అన్నారు. స్థానికంగా ఉన్న ప్రతిభావంతులైన యువతకు ప్రాక్టికల్ శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధిలో మేటిగా తీర్చిదిద్దడమే ఈ సెట్విన్ కేంద్రం ఉద్దేశమని వివరించారు. ఇటీవలే నియోజకవర్గానికి ఏటీసీ శిక్షణా కేంద్రం మంజూరైన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కేంద్రాలను జడ్చర్ల పరిధిలో ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. సెట్విన్ శిక్షణలో కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, బీటీసియన్ బీటీసియన్, లేడీస్ టైలరింగ్, ఎలక్ట్రికల్ కోర్సులు లాంటి వాటికి ఇందులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ వెల్లడించారు. ఇప్పటికే ఇందులో 250 సభ్యులు చేరారని, వారిలో ప్రతి బ్యాచ్ కు 3నెలల



శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ శిక్షణకు సంబంధించిన ఖర్చు రూ.4.50 లక్షలు తానే భరిస్తానని ప్రకటించారు. ఈ కేంద్రాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మంచి నైపుణ్యం ఉపాధి పొందాలని అనిరుధ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తోపాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఎమ్మెల్యే

జడ్చర్ల రహదారులు వెలుగులతో కాంతులీనేలా చర్యలు

జడ్చర్ల రైల్వే గేట్ వద్ద హైమాస్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి







జడ్చర్ల/మిడ్జిల్ సెప్టెంబర్ 4(లోకల్ గైడ్):జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ సెంట్రల్ లైటింగ్ ను గురువారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల పట్టణంలో ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రహదారులు వెలుగులతో కాంతులీనేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## ప్రతి రికార్డు పకడ్బందీగా నిర్వహించాలి.

- జిల్లా పంచాయతీ అధికారి జయసుధ.

- పెద్దేముల్ మండలంలో విస్తృత పర్యటన.



లోకల్ గైడ్/ తాండూర్: ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రికార్డులన్నీ పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ఆయా గ్రామాల కార్యదర్శిలను ఆదేశించారు.గురువారం, పెద్దేముల్ మండల పరిధిలోని చైతన్యనగర్, మంబాపూర్ గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ క్రమంలో...గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన,నర్సరీ, కంపోస్టు షెడ్,మంబాపూర్ రోడ్డు వెంబడి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై ఆరా తీశారు. అనంతరం చైతన్యనగర్లో ఇంకుడు గుంతను పరిశీలించి, గ్రామంలోని కాళీ ప్రదేశంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా కార్యదర్శిలు చొరవ చూపాలని ఆదేశించారు.ఈ మేరకు, పంచాయతీ కార్యదర్శులు క్రమం తప్పకుండా రికార్డులన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, గ్రామంలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్, కార్యదర్శిలు సంజీవ్ కుమార్, నాగరాణి, టీఏ విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య,ఆనందం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్‌లో ఏకదంత వినాయక మండపంలో

-ఘనంగా పెద్దపూజ, అన్నదానం

-పాల్గొన్న..బేరి రామచంద్ర యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీలో ఏకదంత వినాయక ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పెద్దపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీనగర్ మేస్త్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హాజరయ్యారు. కొబ్బరి కాయలు కొడుతూ, పూలతో పూజలు చేస్తూ గణనాథునికి జైకొట్టి పెద్దపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, మోహన్ చారి, సత్యమ్మ, జయరెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, డీజే భవన్, రాజు, భేరి శ్రీనివాస్ యాదవ్, సలీం, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, అశోక్, శ్యామ్ రావు, సాయిచంద్ తో పాటు అనేక మంది కాలనీవాసులు, మహిళాలు, అభిమానులు, మేస్త్రి సంఘం సభ్యులు అంకంరావు, శ్రీనివాస్, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, నర్సింలు, నర్సింగరావు, రవి, మాధవరావు కుటుంబాలతో కలిసి అన్నదానం నిర్వహించగా, ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

## గణేష్ నిమజ్జన

## శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తుతో సర్వం సిద్ధం.

ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు .పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలుజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా గురువారం 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ పంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గురువారం జరిగే శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శోభ యాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిమర్జనం జరిగే ప్రదేశాలు చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా చూడాలని తెలిపారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణం స్పందించాలని పలు చూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు.గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డి.జె.లు వినియోగిస్తే, అట్టి డి.జె. లను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## ఎన్నేపల్లి లో ఘనంగా నిమజ్జన వేడుకలు



వికారాబాద్, లోకల్ గైడ్ సెప్టెంబర్ 4: వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఏనేపల్లిలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తే అన్ని విధాలుగా విఘ్నాలు తొలగిపోయి మంచి జరుగుతుందని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు నిర్వహించారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో స్థానిక ప్రతిష్టించిన హనుమాన్ మందిర వినాయకుడికి 9వ రోజు నిమజ్జన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కోలాటాలు నృత్యాలు చేస్తూ మహిళలు ఎంతగానో ఉల్లాసంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వినాయకుడి వేలం పాటలు 81 వేలకు మాజీ కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి అత్యధికంగా వేలం పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జగ్గరి వెంకటరెడ్డి స్థానిక నాయకులు భూపాల్ రెడ్డి కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని రకాల జంతువుల సంక్షేమం సంరక్షణకై

## మిర్యాలగూడ పట్టణ సమీపంలో ఎనిమల్ బర్త్ పెట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం .

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). అన్ని రకాల జంతువుల సంక్షేమం, సంరక్షణకై మిర్యాలగూడ పట్టణం సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని (జంతు జననం నియంత్రణ కేంద్రం) ఏర్పాటు చేయడం సంతోషమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు,స్టేరిలైజేషన్లు, జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని,



దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు.కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు.ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రెబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడారు.

# 100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది

ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటాం:::సీఏం రెవంత్ రెడ్డి

కోడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి చేస్తా

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

వరద నష్టం పై పూర్తిస్థాయి అంచనాలను అధికారులు తయారు చేయాలి

వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం

కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి

వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సీఏం రేవంత్ రెడ్డి

కామారెడ్డి, లోకల్ గైడ్ : గడిచిన 100 ఏళ్ళలో రాని భారీ వర్షాలు ,వరదలు వచ్చి కామారెడ్డి , ఎల్లారెడ్డి నియోజక వర్గాలను అతలాకుతలం చేసిందని , ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. సి ఎం పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బి . మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుదు బ్రిడ్జి, బుడిగిద్ద గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను , కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని అన్నారు .కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే , ఎంపీ ,ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల , రెవెన్యూ, పోలీస్ , ఆర్%డ%బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు. కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్థనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%డ%బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మీటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ బి . మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల ్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకొంటాం




కామారెడ్డి,లోకల్ గైడ్ : ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు, పునరావాసం వంటి మౌలిక అవసరాలు తక్షణమే అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సహాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సీఎం సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం ముందు వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 6న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

- మండల విద్యాధికారి నర్సింగ్ రావు వెల్లడి.



లోకల్ గైడ్/ తాండూర్: రేపు (శనివారం) సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరుగుతుందని మండల విద్యాధికారి నర్సింగ్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాని ముఖ్య అతిథులుగా తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. సన్మాన కార్యక్రమం.. సాయంత్రం 4.15 గంటలకు తాండూర్ పట్టణంలోని పాత కుంట వినాయక ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నర్సింగ్ రావు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కలదని స్పష్టం చేశారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడ్డ ఉపాధ్యాయుల జాబితా... మాద నరేష్ కట్టెపల్లి స్కూల్ అసిస్టెంట్, చెన్నారం సురేష్ ఆడికిచర్ల, మురళి ఇందూర్, విజయ్ కుమార్, తస్వీర్ శాలిమా, పర్వీన్, అంజయ్య, రాఘవేందర్, పుష్పలత, ఆంజనేయులు, శాంతి, జ్యోతి, విజయ నరసింహులు, రోజా, అలవేలు మంగమ్మ, నర్సిరెడ్డి లు ఎన్నికైనట్లు స్పష్టికరించారు.

## జిఎస్టి తగ్గింపుపై ప్రధాని మోదీకి కృతజ్ఞతగా పాలాభిషేకం

-రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

-శిల్పారెడ్డి, గోదావరి అంజిరెడ్డి





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర బీజేపీ సేవ పక్షం సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిఎస్టి తగ్గించడంపై కృతజ్ఞతగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రాజు రాథోడ్, తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని నిర్వహించండిలి

### ఉప్పరపల్లి చౌరస్తాలో నిమజ్జనానికి తరలి వెళ్లే భక్తులకు




రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): విఘ్నేశ్వరుడికి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు నిమజ్జనానికి తరలి వెళ్తున్న భక్తులు శాంతియుతంగా క్షేమంగా వెళ్లి రావాలని బిజెపి నాయకులు కోరారు. ఉప్పరపల్లి చౌరస్తాలోని సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయలుదేరుతున్న వినాయకులకు స్వాగతం పలుకుతూ స్వాగత వేదుకను ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా వినాయక విగ్రహాలకు భక్తులకు స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. నా స్నేహితులు నాకు ఎంతో సహకారం అందిస్తున్నారని సందీప్ తెలిపారు.. ఈ కార్యక్రమంలోవిఠల్,శ్రీను ముదిరాజ్,అశోక్ రెడ్డి,మోహన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,మల్లేష్ చారి,విజయ్ యాదవ్,సుధాకర్ రెడ్డి,వెంకటేష్ మహి చరణ్ గౌడ్,శివ కుమార్ ,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర గౌడ్ పాల్గొన్నారు...

## యూరియా ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్, లోకల్ గైడ్ : యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యూరియా ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పలువురు స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని, రైతుల అవసరాలకు పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 70 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వచ్చే యాసంగి సీజన్ లో కూడా ఎరువుల



కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లె దవాఖానా, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. పల్లెదవాఖాన ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని, వ్యాక్సినేషన్ ను నూటికి నూరు శాతం అమలయ్యేలా చూడాలన్నారు. డెంగ్యు, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణ కోసం ఫాగింగ్, స్ప్రే జరిపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా మారిన టాయిలెట్ స్థానంలో కొత్త టాయిలెట్ మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. చిన్నారులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గౌడ్) వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను భాజపా వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాని వీర తెలంగాణ సాయుధ పోరాటంలో గాని భాజపా నాయకులు ఎవరు పాల్గొనలేదని చెప్పారు. ప్రజల చరిత్రను వక్రీకరించడంలో భాజపా అందవేసిన చేయిగా ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడానికి తప్పుపట్టారు. ఆ పోరాటము అంతా దున్నేవాడికే భూమి మరియు స్వేచ్ఛ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. భూమి బుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, వార్షికోత్సవ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టు అయినా శ్రీశైలం సొరంగం మార్గం పనులను ప్రారంభించాలని, కాళ్ల పరిమితి నిర్ణయించి పూర్తి చేయాలన్నారు. శాసనసభలో వెనకబడిన తరగతులకు 42% రిజర్వేషన్ల చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపినా, గవర్నర్ వెంటనే సంతకం చేయాలని అఖిలపక్ష పార్టీలు కోరిన నిర్ణయం తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు గవర్నర్ దగ్గరికి పలు సవరణలు చట్టాలు పంపిన సంతకాలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్న విషయం గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల పై కూడా గతంలో మాదిరిగా కాకుండా వెంటనే సంతకం చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలతో జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించిందని, నివేదించిన ప్రకారం కేంద్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం కింద నిధులను విడుదల చేయాలని కోరారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పట్టు విడిచి నిధులను కేటాయించాలన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పై ఎన్ డి ఏ నేతలు ముఖ్యంగా భాజపా నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. వ్యక్తిగత విమర్శలు భాజపా నేతలు చేయవద్దని హితవు పలికారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ మాట్లాడుతూలి రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగానికి యూరియా కొరత లేకుండా బాధ్యత తీసుకుని విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని వారు సూచించారు. అదేవిధంగా భారతదేశం మీద అమెరికా చేస్తున్న ఒత్తిడి ప్రమాదకరమని భారత దేశ సరుకుల మీద 50% సుంకాలు విధించడం అమెరికా ప్రభుత్వం చేస్తున్న బ్లాక్మెయిల్ అని వారు అన్నారు. అమెరికా చేస్తున్న బ్లాక్ మెయిల్ పై మోడీ ఎందుకు ఖండించడం లేదని నోరు మెదపకుండా ఉన్నారని వారు ప్రశ్నించారు. ఇండియా చైనా రష్యా దేశాల మధ్య స్నేహ సంబంధాలు ఆహ్వానించదగ్గ పరిణామాలని ఈ సంబంధాలు సహకారం బలోపేతం అయితే అమెరికా మెడలు వంచవచ్చని వారు గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏ ఎమ్ ఆర్ పి, బ్రాహ్మణ వెళ్ళాముల ప్రాజెక్టు కింద ఉన్న అన్ని చెరువులను కుంటలను నింపాలని అన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులు షాపుల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్న ఒక్కటి రెండు బస్తాలు కూడా దొరకడం లేదని అన్నారు. అధికారులు మంత్రులు మాత్రం యూరియా కొరత లేదని ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాల వలన జిల్లాలో అనేక ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు చెక్ డ్యాములు దెబ్బ చిన్నాయని, కొన్ని పంటలకూ నష్టం జరిగిందని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపి, నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య, డబ్బికారి మల్లేశం బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్




నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యూల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని




సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. కాగా, గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సిఎం సహాయనిధి వరప్రదాయని గా నిలుస్తోందని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వం వద్ద దరఖాస్తు చేయగా, ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేసింది. గురువారం క్యాంపు కార్యాలయంలో ఈ ఎల్ఓసిని అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

## జర్నలిస్టులు మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



నాగర్ కర్నూల్లోకల్ గైడ్ :సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంచర్ల శ్యామ్ సుందర్ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా టగురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. అందుకు యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు, ఈసిజీ, టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత వైద్యులు, న్యూరాలజీ, నరాల నిపుణులు ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ గతం లో ఈ మెగా హెల్త్ క్యాంపునుఎప్పుడు నిర్వహించ లేదని ఇలాంటి కార్యక్రమం రాష్ట్ర శాఖ ఏర్పాటు చేస్తుదుందుకు రాష్ట్ర శాఖ కు మరియు ఏశోద హాస్పిటల్ సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పుట్టపాగా వెంకట్ స్వామి మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏశోద హాస్పిటల్ సహకారం తో ఇంత పెద్ద కార్యక్రమం జిల్లా లో చేస్తున%శీ%దుకు ఈ అవకాశం ను జిల్లా జర్నలిస్టు లు ఎన్నో రకాల ఇంబందులకు గురవుతూ వుంటారు కాబట్టి అందరు ఈ సదావకాశంను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమం గురించి ఇంకా ఏమైనా వివరాలు తెలుసుకోవాలంటే టియూడబ్ల్యూజే ఐజేయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ (9704575988) ను సంప్రదించాలని కోరారు. వారితోపాటు తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ ఉన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన జిల్లా మత్స్యశాఖ అధికారి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యుల నమోదుకుగాను సొసైటీ ప్రతినిధుల నుండి 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఆమెను నాంపల్లి కోర్టులో హాజరు పరిచి అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కాగాఅవినీతి అధికారులపై ఏసీబీ అధికారులకు ఏ సమయంలోనైనా ఫోన్ చేయవచ్చని ఫిర్యాదు దారయుని పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఎసిబి అధికారులు తెలిపారు 9440 44 6106 నెంబర్ గాని ట్విట్టర్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చున్నారు

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం మహా అన్నప్రసాదం

### గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):- జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. గురువారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నప్రసాదం దాత. కొత్తూరు వాసు గీత వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా



మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , సత్తయ్య, శివాజీ , బాలాజీ, సంతోష్,బాబురావు, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారుఅందరూ దరఖాస్తు చేసుకోవాలి.

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ



మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం తీసుకురావడం జరిగిందని ,జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు మరణించినా మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, అవసరమైన పత్రాలన్నింటిని గతంతో పోలిస్తే లక్షన్నరకుపైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'గురుదేవో మహేశ్వరః' - త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఖమ్మం : లోకల్ గైడ్: సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా కాంగ్రెస్ పార్టీ

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 05 (కల్వకుర్తి) ఆమనగల్లు పట్టణములోనీ శ్రీలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశనికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే కల్వకుర్తి నియోజకవర్గంలో 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు.ముఖ్య %%రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో గ్రామాల్లో కమిటీలు వెయ్యాలి అని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు,మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ డైరక్టర్లు వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ దనంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆనంత రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ నిట్ట నారాయణ,పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు ఎంగాలి ప్రసాద్, ఎన్ యూ ఐ కార్యదర్శి పరీధ్,వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు పట్టణ ముఖ్య నాయకులు ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్,సత్యం,వేంకట్ రెడ్డి,ఖాదర్,శ్రీధర్,కాలే మల్లయ్య, అలీం, దుద్దు కృష్ణ, విజయ్ రాథోడ్,కొప్పు సుదర్శన్, ద్యాసాని బాల్ రెడ్డి, రమణరెడ్డి, మల్లేష్ నాయక్,శ్రీను నాయక్, కొప్పు సాయిలు, కొప్పు శ్రీశైలం, కొప్పుయాదయ్య,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## జిల్లాస్థాయి ఉపాధ్యాయుల పురస్కారానికి ఎంపిక




తుర్కపల్లి, సెప్టెంబర్ 4( లోకల్ గైడ్)సుదీర్ఘకాలం విద్యారంగానికి చేసిన సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, నాగాయపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సంకేపల్లి సంపత్ రెడ్డి లకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైనారు. ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు భాషెట్టి విష్ణు మాట్లాడుతూ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం రావడం సంతోషకరమైన విషయమని వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# జడ్చర్లలో అగ్నిమాపక కేంద్రం నూతన భవన ప్రారంభం

మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం

ప్రజల భద్రత కోసం ఆధునిక సదుపాయాలతో కేంద్రం ఏర్పాటు

పట్టణ అభివృద్ధిలో మరో ముందడుగు





జడ్చర్ల/మిడ్జిల్ సెప్టెంబర్ 4(లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రం భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...**

"ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించే అగ్నిమాపక విభాగానికి తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా ఆధునిక పరికరాలు, సిబ్బందిని ఈ కేంద్రంలో ఏర్పాటు చేశాం. జడ్చర్ల పరిసర ప్రాంతాలకు ఈ కొత్త కేంద్రం భద్రతా పరంగా పెద్ద తోడ్పాటు అందిస్తుంది" అని తెలిపారు.

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ...**

"జడ్చర్ల పట్టణం అభివృద్ధిలో మరో ముందడుగుగా ఈ అగ్నిమాపక కేంద్రం నిలుస్తుంది అని అన్నారు. పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వాణిజ్య కార్యకలాపాల దృష్ట్యా ఈ కేంద్రం అవసరం అన్నారు. ప్రజలకు అత్యవసర సర్వీసులు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుంది. మా నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులను తీసుకురావడంలో ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి , మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , %వాబీజ% చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , జిల్లా అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, హెటిరో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కంటి చూపు కోల్పోయిన వ్యక్తి ఇంటి నిర్మాణానికి చేయూత ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 05 (కల్వకుర్తి) ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సిరిగాని లాలయ్య అనే వ్యక్తి ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో%ఎ% రెండు కండ్లు నరాలు పోగొట్టుకోవడం తో రెండు కళ్ళలో కంటి చూపు మందగించింది ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న పోలేపల్లి గ్రామ వాసి మాజీ ఎంపిటిసి దోనదుల కుమార్ కంటి చూపు కోల్పోయిన లాలయ్య భార్య కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకుపోవడంతో లాలయ్య ఇంటి నిర్మాణం కోసం సహాయం చేయమని అడగడం జరిగింది లాలయ్య ఇల్లు నిర్మానించేటప్పుడు ఉప్పల చారిబుల్ ట్రస్టు ద్వారా ఇసుక స్టీలు సిమెంటు లాలయ కుటుంబానికి సహకారం చేస్తానని ఉప్పల వెంకటేష్ చెప్పారు లాలయ్య కుటుంబ సభ్యులతో పాటు పోలపల్లి గ్రామస్తులు వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమరాజు, శ్రీరాములు, లాలయ్య, యాదయ్య, వెంకటయ్య, శ్రవణ్, గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 05 (కల్వకుర్తి) తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన వడ్డే వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయ%శీ% అందజేశారు కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ బేగరి రాములు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు చెన్నయ్య,కటికల శేఖర్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి,నిదురం అశోక్, బాలకిష్టయ్య, అజయ్,అంకుషనిదురం యాదయ్య, క్రిష్ణ,మల్లేష్, నరేష్,బాల్ రాజ్,శివ రాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## దయగల దయాకర్ అన్నకు అరుదైన గౌరవం..!



ఖమ్మం: లోకల్ గైడ్:పొంగులేటి శీనన్న రాజకీయ ప్రస్తావనంలో దయాకర్ రెడ్డి ప్రస్తావన ఎవరికి తెలియనిది కాదు.. జిల్లాలో ఒక్కడిగా ఒంటరిగా రాజకీయ అడుగులు మొదలెట్టిన నాటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అఖండమైన కార్యకర్తల ఆత్మీయత మొదలు శీనన్న పై కుట్రలు కుతంత్రాలతో ఒంటరిని చేసిన శూన్యం వరకు అన్ని తానే వ్యవహరించిన ఓ శక్తి దయాకర్ అన్న.. రాజకీయ ఎత్తుగడలకు పొంగులేటి శీనన్న అభిమానులను ఒక్కొక్కరిని ఒంటరిని చేయాలనుకున్న ప్రతిపన్నాగానికి శీనన్న ఆదేశాల మేరకు అందరికీ అండగా నిలిచింది దయన్న మాత్రమే.. అధికార అహంకారంతో మంత్రదండం చేతిలో ఉంది కదా అని పీడియాట్ కేసుల నుండి చిల్లర కేసులు బనాయించిన ప్రతి కక్ష సాధింపుకు ప్రతి చర్యగా శీనన్న దళానికి అధిపతిగా అందరి ఆత్మీయుడిగా శీనన్న అభిమానుల అనుచరుల బాగోగులు చూసుకున్నాడు..ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాబలం మూట కట్టుకున్న శీనన్నను శూన్యమైన రాజకీయాల్లోకి నెట్టే కుట్ర నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంలో శీనన్న కలలగన్న ప్రతికలకు రామసేతుగా పనిచేశాడు..శీనన్నకు మంత్రి హెూదా వచ్చిన, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు అత్యంత సన్నిహితుడిగా క్యాబినెట్ మంత్రిగ

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు 25 కోట్లు మంజూరి చేసినందుకు బ్రాహ్మణ సంఘాల నాయకులు హర్షం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).విదేశీ విద్య వివేకానంద విద్యానిధి తో వివిధ దేశాలలో చదువుకోవటం కొర కు వెళ్లిన విద్యార్థులు, జనవరి 2023 లో 20 లక్షలకు వివేకానంద విద్య నిధిపై మంజూరి పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్న ప్రభుత్వం, ఈ రెండు సంవత్సరాలు ఆ బిల్లు పాస్ కాకా వివిధ దేశాలకు వెళ్లిన విద్యార్థులు అనేక అవస్థలు పడ్డారు. కొందరి విద్య పూర్తయి దాటిపోయాయి. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు నానా తంటాలు పడి వేసారి పోయారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఉండిపోయింది. బ్రాహ్మణ పరిషత్ చుట్టూ తిరిగినా లాభం లేకపోయింది బ్రాహ్మణ సంఘాలలో కొన్ని సంఘాలు ప్రభుత్వానికి తొత్తులుగా మారి వాళ్ళ పబ్బం గడుపుతున్నారు. అప్పటికి విదేశానికి వెళ్ళిన విద్యార్థులు చదువులు కూడా పూర్తి చేసుకున్నారు. తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పటి ఫైల్స్ అన్ని తెప్పించుకొని విదేశీ విద్య కోసం వెళ్ళిన వారి వివరాలను తెప్పించుకొని చూస్తే వాళ్లకు అనుకూలంగా గత ప్రభుత్వం బ్రాహ్మణ సేవా సంఘాలు భోపా అధ్యక్షులు సుశీల్ కుమార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వింజమూరు సుధాకర్ కృషి వలనఇట్టి నిధులు ప్రభుత్వం నుండి ఇప్పించి పిల్లల మరియు తల్లిదండ్రుల బాధలు తీర్చాలని మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధార్మిక పరిషత్అడ్వైజర్ గోవిందా హరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజరామయ్య ,ఉపముఖ్యమంత్రి ఫైనాన్సు మినిస్టర్ బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు మొరపెట్టుకోగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతో మేడం శైలజ రామ అయ్యరగారుకృషి వలన నిన్నటి రోజున 25 కోట్ల బ్రాహ్మణ పరిషత్తు నిధులు జమ చేసినందుకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు గంగు నవీన్ వల్లూరి పవన్ రాష్ట్ర కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విష్ణు దాస్ గోపాలరావు కార్యదర్శి సంపత్ కుమార్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మిగతా మొత్తం విదేశీ విద్య నిధికి ఇవ్వాల్సిన డబ్బు కూడా, నిధులు బ్రాహ్మణ పరిషత్ కు జమ చేసి విద్యార్థుల వారి తల్లిదండ్రుల రుణ బాధలు తీర్చాలని బ్రాహ్మణ పరిషత్ కు జమ చేసిన డబ్బును సత్వరమేవిద్యార్థుల ఎకౌంటు లో జమ చేయాలని విష్ణు దాస్ గోపాలరావు సంబంధిత పరిషత్ అధికారులను కోరారు .ఈ నిధుల కోసం అడపా దడపా ప్రభుత్వానికి విన్నవించుకున్నబ్రాహ్మణసంఘ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. మిగతా విద్యార్థులకు చెల్లించాల్సిన డబ్బులు ప్రభుత్వం వారు సత్వరమే స్పందించాలని కోరారు

## నిఘా నీడలో భైంసా, గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్ళే మార్గంలో,4 డ్రోన్లు, అదనంగా 120 సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా

600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు



నిర్మల్ : లోకల్ గైడ్ : భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలైన ఏర్పాట్లు చేయబడ్డాయని జిల్లా ఎస్పీ తెలిపారు.భైంసా పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి,120 సిసి కెమెరాలను,4 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు అన్ని కూడా హైదరాబాద్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేశామని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూగణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు.శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా భైంసా పట్టణంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు



పేర్కొన్నారు.శాంతి భద్రతల భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు జరగకుండా సమన్వయంతో, ఓపికతో పనిచేయాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు.బందోబస్తు విధులు నిర్వహించుటకు మేము, మా సిబ్బంది, సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ , ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
న్యూస్
శుక్రవారం - 05- సెప్టెంబర్- 2025

# భక్తి శ్రద్ధలతో వినాయక శోభాయాత్ర.

- భజన కీర్తనలు పాడుతూ గణనాథుడి సాగనంపు.

- పెద్దేముల్ గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలో గణేష్ శోభయాత్రను గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం గణపతిని, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భజన కీర్తనలు పాడుతూ విగ్నేశ్వరున్ని ఘనంగా సాగనంపారు. ముఖ్యంగా చిన్నారుల నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా గ్రామంలోని ఆయా విధులలో ప్రతిష్టించిన వినాయకులను శాంతియుతంగా, అత్యంత పవిత్రంగా నిమజ్జనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు అత్యంత ఆసక్తితో శోభయాత్రను కళ్ళకు అతుక్కునట్లు తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## యాంగ్ లార్డ్స్ ఆఫ్ గణేష్ లడ్డును రూ. 5202 కు కైవసం చేసుకొన్న పి. శ్రీ వర్షిత్ ( పండు)





రాజేంద్ర నగర్, లోకల్ గైడ్ :: వినాయకుని లడ్డును వేలం పాటలో దక్కించుకోనేందుకు భక్తులు పోటీలు పడ్డారు. బుధవారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో యాంగ్ లార్డ్స్ ఆఫ్ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి ముందు భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను పంచిపెట్టారు. అనంతరం సందర్భంగా వినాయకుని లడ్డును చేసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ వేలంపాటలో శ్రీ వర్షిత్ (పండు )విఘ్నేశ్వరుని లడ్డును రూ. 5202 లకు దక్కించుకొన్నారు. తదనంతరం యువకులు భక్తిశ్రద్ధలతో తీన్మార్ పాటలకు డ్యాన్సులు చేస్తూ వినాయకున్ని రాజేంద్రనగర్ లోని పత్తికుంట లో నిమజ్జనానికి సాగనంపారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఆర్ కమలేష్ కుమార్, ఎన్ శేఖర్, డి ఆంజనేయులు, పి వెంకటేష్, సిద్ధం శ్రీనివాస్, పి రమాకాంత్, యువకులు జగన్నాథ్, పృధ్విరాజ్, లోక్నాథ్, పి సాయి చరణ్, శ్రీ సాయి తేజ, పి శ్రీ వర్షిత్, వినీత్, సిద్ధార్థ్, హర్షల్, సాయి చరణ్, అఖిలేష్, ప్రభాస్, శ్రీధర్ శ్రీధర్, సంజయ్ లు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోవినాయకుడికి వినతి పత్రం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).జనాభాలో మేమెంతో మాకంత వాటా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి మనసుని ప్రసాదించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా కేంద్రం రామగిరి లో వినాయక మండపంలో వినాయకుని విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వర మహారాజ్ గారికి బీసీలు కోరడం ఏమనగా తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కు చెందినవారము 110 కులాలపైగా ఉన్నాము మొత్తం జనాభాలో సుమారు 60 శాతం ఉన్నదని ప్రాథమికంగా ప్రభుత్వ అంచనాలు .గత 75 సంవత్సరాల నుండి కేవలం జెండాలు మోసే కార్యకర్త లాగానే అన్ని రాజకీయ పార్టీలు బీసీలని వాడుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా బీసీ ప్రజానికం పైన విఘ్నేశ్వరుని దయ ఉంచి మీ యొక్క ఆశీస్సులతోటి చట్టసభల్లో , స్థానిక సంస్థలు ఎన్నికల్లో జనాభా తమాషా ప్రకారం రాజ్యాంగ బద్ధమైనటువంటి రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధిపతులకు మంచి మనసు ప్రసాదించి ఎటువంటి అడ్డ%శీ%కులైన తొలగించి రిజర్వేషన్లు కల్పించే విధంగా నిర్ణయం తీసుకొనుటకు విగ్నేశ్వర మహారాజు కి విన్నవించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్నాస్ వినయ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రాజ్ కుమార్ యాదవ్ , రమేష్ ,పృధ్విరాజ్, ప్రభాకర్ ,జితేందర్, వినయ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు

## బాధితుడికి విలేఖరి సదానందచారి పరామర్శ

మల్కాజిగిరి, సెప్టెంబర్ 4, (లోకల్ గైడ్): గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన పేయింటర్ లక్ష్మణ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న మల్కాజ్గిరి విలేఖరి సదా నంద్ చారి గురువారం లక్ష్మణ్ ఇంటికి వెళ్లి పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీరు ధైర్యంగా ఉండాలని, మా మిత్రులతో కలిసి తోచినంత ఆర్థిక సహాయం చేస్తానని భరోసా మనిచ్చారు. మీ అనారోగ్య సమస్యను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. అంతేగాకుండా సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మీకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి తగిన చర్యలు తీసుకుంటా నని సదానందచారి బాధితునికి ధైర్యం చెప్పారు.

## చదువు ఉంటే ఏదైనా సాధ్యమే..నాగఫణి శర్మ

-ఉత్తమ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సన్మానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చదువు ఉంటే ఏదైనా సాధ్యమేనని సహస్ర అవధాని, పద్మశ్రీ మాడుగుల నాగమణి శర్మ అన్నారు. శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల బాధ్యతంతా ఉపాధ్యాయుల దేనని, విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలనీ సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అందుకు ఉపాధ్యాయుల తగిన విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, డీసీపీ సుజనా కర్ణం, శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, హోప్ ఫండేషన్ చైర్మెన్ కొండా విజయ్, సీనియర్ కరస్పాండేట్స్ బండ నరేంద్ర బాబు, వెంకటేశ్వర రావు, రాజేశ్వర్ రావు, ఫణికుమార్, విజయ్, సూర్యనారాయణ, బిజ్జేశ్వర్ రావు, ఎంఈఓ వెంకటయ్య, ప్రముఖ సంగసేవకులు బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారం,

ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలలతో నాణ్యమైన విద్య లక్ష్యం

ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి,

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం,

రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు,





నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్‌లో నిర్వహిం చిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యేలు, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి లు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా స్థాయికి ఎంపికైన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటో, శాలువా, పూలమాలతో సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తారని, మంత్రి జూపల్లి ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మా నించుకుంటున్నామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని భావించి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తరగతి గదులు, ఫర్నిచర్, పాఠ్య పుస్తకాలు వంటి మౌలిక వనరుల సరఫరాతో పాటు, పోషకాహారంతో కూడిన మెరుగైన భోజన సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది, సమాజ నిర్మాణానికి పునాది వేసే వృత్తి అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దడంలో, అతని వ్యక్తిత్వ వికాసంలో, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల త్యాగం, కృషి వల్లే సమాజంలో ప్రతి వృత్తిలోనూ ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని గుర్తుచేశారు. తన జీవిత ప్రయాణంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో విలువైనదని చెప్పిన మంత్రి, ఉపాధ్యాయులంటే నాకు ఎనలేని గౌరవం ఉంది. వారి సేవలను నేను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటాను. ఈ గౌరవం, ఈ కృతజ్ఞత భావం ఎల్లప్పుడూ నా హృదయంలో ఉంటుంది అని అన్నారు. శాసనమండలి సభ్యులు కుచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. తాము నేటి ఈ స్థాయికి రావడానికి కారణం ప్రభుత్వ పాఠశాలల్లో పొందిన మౌలిక విద్యేనని గుర్తు చేశారు. ఆ కాలంలో తాము సాధారణ వాతావరణంలో చదువుకున్నప్పటికీ, ఉపాధ్యాయుల అంకితభావం, కృషి, మరియు విద్యా పట్ల ఉన్న నిబద్ధత వల్లే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్నామన్నారు. పాఠశాల దశలో మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయుల పేర్లు, వారి పాఠాలు ఇప్పటికీ తన మనసులో నిలిచివున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావంతోనే సమాజం ముందుకు సాగుతుందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని అన్నారు. చిన్నతనంలో అందించిన ఆ విలువలు, క్రమశిక్షణ, జ్ఞానం వల్లే తాను ప్రజల సేవ చేయడానికి ఈ స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.... దేశ అభివృద్ధి తరగతి గది నుంచే ప్రారంభమవుతుందని నమ్మిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాశాఖ పారదర్శకంగా పనిచేస్తోందని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ఎన్నడూ లేని విధంగా పారదర్శకంగా నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.... ప్రతి పిల్లవాడికి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పిస్తూ మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి చెందినవారని, విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేత మంత్రి జూపల్లి కృష్ణారావు అనుభవాన్ని ప్రస్తావిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో తాము ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవిని త్యాగం చేసి ప్రజల కలలను నెరవేర్చడానికి కృషి చేసిన ఆయనలాంటి నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మంచితనం వల్లే ప్రజల మన్ననలు పొందారని, ఆయన కుమారుడు కూడా ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే, వారు ఉన్నత స్థానాలను చేరుకుంటారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది. ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం వల్లనే నేను నేటి ఈ స్థాయికి ఎదిగాను అని అన్నారు. తన పాఠశాల రోజుల్ని ఈ సందర్భంగా స్మరించుకున్న ఆయన, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయుల సమర్పణ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు, ఏకరూప దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాల సరఫరా వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 23వ స్థానంలో ఉన్న జిల్లా, ఉపాధ్యాయుల కృషితో 13వ స్థానానికి చేరుకుందని, ఇది ఉపాధ్యాయుల సమర్పణకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని, తరగతి గదిలో బోధన నైపుణ్యాలను వినియోగించి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంపొందించాలనే పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను అత్యంత ఘనంగా మెమొంటో శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేదికను విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కనులపండుగలా సాగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి, వారి సేవలను గౌరవిస్తూ ఘన సన్మానాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి, కిరణ్ కుమార్, మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మెడికల్ కళాశాల 500 పడకల ప్రభుత్వ హాస్పిటల్ భవనం ప్రారంభోత్సవం

దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,



లోకల్ గైడ్: సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారు. ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి. రూ. 186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల ,హాస్టల్ భవనాల ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూరూ. 23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ వార్డ్ ప్రారంభించిన మంత్రి. రూ. 273.4 కోట్లతో 500 పడకల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన. కనిపించే దేవుడే వైద్యుడు అని మన పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని వైద్యో నారాయణో హరి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ . 23. 75 కోట్లతో 50 బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ ను , రూ . 186 కోట్లతో మెడికల్ కాలేజీ , హాస్టల్స్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రూ . 273.4 కోట్ల వ్యయం తో నిర్మించనున్న 500 పడకల




సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . అనంతరం , సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియం లో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వైద్య వృత్తికి ఎంతో పవిత్ర మైన వృత్తిగా ప్రజలు భావిస్తారని వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలు అయ్యేవారని అలాంటి పరిస్థితిని మార్చేందుకు కోసం ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రభుత్వం అదునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జిల్లా నుండి ఒక్క రోగి కూడా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు వెళ్లకుండా స్థానికంగానే చికిత్స అందించేలా రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు సంగారెడ్డి వైద్య కళాశాల, ఆసుపత్రులలో అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ నిధులకు మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్య చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వైద్య విద్యార్థులు మంచి నైపుణ్యం గల వైద్యులుగా రూపొంది ప్రజలకు సేవలు అందించాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ యువ డాక్టర్లు అందరు రాజకీయాలకు రావాలని, రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, విద్యావంతులు రాజకీయాలకు వస్తే దేశం మరింత పురోగతి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమము లో హెల్త్ సెక్రటరి డా . క్రిస్టినా , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎమ్మెల్యే లు చింతా ప్రభాకర్ , డా . సంజీవ రెడ్డి , మాణిక్ రావు , , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ప్రకాష్ రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు , విద్యార్థులు, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వినాయక మండపాల సందర్శనలో..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక నవరాత్రుల ఎనిమిదవ రోజు సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్ పరిధిలోని గోపీనగర్, నెహ్రూనగర్, మసీద్‌బండ ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుని ప్రత్యేక పూజలలో పాల్గొని, భక్తులతో మమేకమయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె ఎన్ రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాధితుడికి విలేఖరి సదానందచారి పరామర్శ



మల్కాజిగిరి, సెప్టెంబర్ 4, (లోకల్ గైడ్): గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన పేయింటర్ లక్ష్మణ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న మల్కాజ్గిరి విలేఖరి సదా నంద్ చారి గురువారం లక్ష్మణ్ ఇంటికి వెళ్లి పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీరు ధైర్యంగా ఉండాలని, మా మిత్రులతో కలిసి తోచినంత ఆర్థిక సహాయం చేస్తానని భరోసా మనిచ్చారు. మీ అనారోగ్య సమస్యను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. అంతేగాకుండా సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మీకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి తగిన చర్యలు తీసుకుంటా నని సదానందచారి బాధితునికి ధైర్యం చెప్పారు.

## గత ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ మంజూరు

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



లోకల్ గైడ్ :సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంగారెడ్డి మెడికల్ కాలేజి ని మంజూరు చేసిందని అన్నారు. వర్చువల్ గా క్లాసులు సైతం ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో విద్యార్థులతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల లో నూతనంగా నిర్మించిన భవనాలతో పాటు క్రిటికల్ యూనిట్ విభాగం , 500 వందల పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.

## కనుల పండుగగా పార్డి(బి)లో కర్ర వినాయకుని శోభాయాత్ర.



నిర్మల్ : లోకల్ గైడ్ :కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుని శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. 9 రోజుల పాటు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం గణపయ్యను ఊరేగించే రథాన్ని రంగు రంగు పూలతో సుందరంగా అలంకరించారు. డప్పు వాయిద్యాలతో గ్రామంలోని ప్రధాన కూడలిలో గణేష్ శోభాయాత్ర సాగుతోంది.మహిళలు, పురుషుల కోలలు కోలాటలు, భజనలు నృత్యాలు కీర్తనలతో భక్తి పారవశ్యంతో రమనీయంగా సాగుతుంది.

## లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్ :సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించిందని తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరువాత విడతలో వచ్చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో సైతం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తున్నది

### -ఉపాధ్యాయులే..డిఈఓ సుశీందర్ రావు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తున్నది ఉపాధ్యాయులేనని రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశీందర్ రావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్నీ పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల రాయదుర్గంలోని నాగార్జున హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ..తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదేనని, అలాంటి ఉపాధ్యాయులను సన్మానించడం మన కర్తవ్యం అని అన్నారు. ఓపికతో మాకు పాఠాలు నేర్పుతున్న ఉపాధ్యాయులకు ఋణపడి ఉంటామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పదో తరగతిలో మంచి మార్పులు సాధించిన అనిరుదే బేహ, గోపిక అపర్ణ, లకు బంగారం పథకాలు, సాయి నేహా, ప్రణీత, మణికంఠ యాదవ్, మేహివిష్ ఫాతిమా, అక్షిత, గిరీష్ లకు వెండి పథకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణ గౌడ్, కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ సుందరి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### - త్వరలో నూతన భవనం ఏర్పాటు చేస్తా.



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని జమ్మి చెడు జమ్ములమ్మ ఆలయ సమీపంలో అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో మినీ వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. గద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ను గద్వాల ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల భవనంలోని తరగతి గదిలో పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉఅందన్నారు. ఇక్కడ పిల్లలు తల్లిదండ్రులు, ఉన్నారు. విషయం ఈరోజు నా దృష్టికి ఎవరు తీసుకురాలేదన్నారు. ఇన్చార్జి పాఠశాలలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే త్వరలోనే పాఠశాల సంబంధించిన హద్దులను బౌండ్రిని మూడు నాలుగు రోజుల్లో పూర్తిచేసి చేస్తామని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో నూతన భవనం ఏర్పాటుకు అదనపు తరగతుల ఏర్పాటు నా వంతుగా కృషిచేసి త్వరలోనే మూడు నాలుగు నెలల లో నూతన భవనం ఏర్పాటు చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం పాఠశాలలో నాలుగో తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు. ప్రభుత్వం దృష్టికి విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అప్గ్రేడేషన్ చేసి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు చదువుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, నాయకులు గంగాధర్ గౌడ్, ప్రవీణ్ , సంగాల నర్సింహులు, శ్రీరాములు, మండల విద్యాధికారి, ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ



తుర్కపల్లి ,సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో వినాయక మండపం వద్ద వినాయకునికి మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్య సంతోష్ నాయక్, జూపల్లి గౌరీనాథ్, గురు శ్రీశైలం, పాంగల బాలకృష్ణ, సుగ్రీవ చారి, జూపల్లి రాజు ,గురు మల్లేష్, ధరావత్ శివ నాయక్ ,జాగిల్లపురం సతీష్, గురు వంశీ ,గురుమూర్తి ,అల్వాల మహేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని దౌదరపల్లి సమీపంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల ఈనెల 6 న లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు గృహప్రవేశం చేసే అన్ని మౌలిక సదుపాయాలతో అన్ని ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్‌లో పాక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష

### -సైబరాబాద్ డిసిపి క్రైమ్స్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలోనీ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో నమోదైన పాక్సో కేసులో నిందితుడు అద్దాల నానికి మెడ్చల్ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. కిడ్నాప్ కేసులో 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు 10 వేలు జరిమానా, అత్యాచారానికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించింది. బాధితురాలికి 2 లక్షల పరిహారం ప్రకటించింది.

## శాస్త్ర స్కూల్ లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాస్త్ర స్కూల్ లో గురువారం టీచర్స్ డే, వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించారు. శాస్త్ర స్కూల్ చైర్మన్ చంద్ర చంద్రశేఖర్ ,మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు.విద్యార్థులు విజయం సాధించడానికి కష్టపడి మార్గనిర్దేశం చేసే ఉపాధ్యాయుల త్యాగం ఎప్పటికీ మరవరానిది.ప్రతి విద్యార్థి గురువుల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి.అలాగే ప్రతి విద్యార్థి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని ఆదర్శంగా తీసుకొని తన జీవితాన్ని సార్థకం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. ప్రముఖ తత్త్వవేత్త, మహోన్నత విద్యావేత్త మరియు భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను ఆనందపరిచారు. ఈ సందర్భంగా మొత్తం స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో శాస్త్ర స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ ,ప్రిన్సిపల్ కరుణారావు, ఇన్చార్జ్ క్రాంతి కుమార్, సురేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## గణేశ నిమజ్జనం సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత

### - సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గణేశ్ విగ్రహాల తుది నిమజ్జనం సందర్భంగా 2025 సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ ఉదయం 6 గంటల వరకు టాడీ, వైన్ షాపులు, రెస్టారెంట్ లలోని బార్లు (స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లు మినహా) మూసివేయాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతి ఆదేశాలు జారీ చేశారు.

## తంగళ్ళపల్లి, విశ్వనాథపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి



లోకల్ గైడ్ న్యూస్ :కొందుర్గు:డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులుఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొందుర్గు మండలం వెంకిర్యాల తాత్కాలిక బ్రిడ్జి పూర్తిగా తెగిపోవటం వల్ల బస్సుల రాకపోకలు నిలిచిపోయాయని, పేద విద్యార్థులు, రైతులు, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తంగళ్ళపల్లి, విశ్వనాథపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ మీదుగా కొందుర్గుకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని షాద్ నగర్ డిపో మేనేజర్ ఉష గారికి విజ్ఞప్తి చేసి, వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల నాయకులు ఎర్ర రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు మండలానికి మహర్దశ ..

### రూ. 5 కోట్లు 60లక్షల తో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి హెచ్ఎండిఏ నిదుల ద్వారా మంజూరు

### రూ. 12 లక్షల చొప్పున మూడు అంగన్వాడీ భవనాలు ఎన్ఆర్జీఎస్ నిదుల ద్వారా మంజూరు

### కల్వర్టులు, వంతెనల మరమ్మత్తులకు భారీగా నిధులు



కొందుర్గ్ మండలలోకల్ గైడ్ న్యూస్ : కేంద్రంలోని భైరంపల్లి, ఉత్త రాస్ పల్లి,టేకులపల్లి, గంగనగూడెం, తంగేడిపల్లి గ్రామాలలో బ్రిడ్జ్ శెంకుస్థాపనకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మేల్యే వీర్లపల్లి శంకర్ఉత్తరాస్ పల్లి - టేకులపల్లి మధ్యన రోడ్డు మరమ్మతులకు రూ. 1 కోటి 26 లక్షలు, తంగేళ్లపల్లి, చించోడు గ్రామాల మధ్యన వంతెన నిర్మాణానికి 1 కోటి 98 లక్షలు, అదేవిధంగా రేగడి చిలకమర్రి నుంచి రాంచేంద్రపూర్ మధ్యలోని కల్వర్ట్స్ నిర్మాణాలకు 1 కోటి 10 లక్షలు,తంగేళ్లపల్లి పిడబ్ల్యూడి రోడ్ గంగన్నగూడ రహదారుల పరిధిలో కల్వర్టులు, చిన్న వంతెనల మరమ్మతులకు 1 కోటి 26లక్షలతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి పైల్వాను, పైల్వాను నరసింహారెడ్డి మంత్రి మల్లేష్, మల్లేష్ మల్లేష్ సిద్దు కుమార్, వెంకటయ్య, ప్రసాద్ బిర్ల మల్లేష్ మల్లేష్ వెంకటయ్య దామోదర్ రెడ్డి విక్రం రెడ్డి సత్యం రెడ్డి సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన నాగరాజు రాజేందర్ గౌడ్ పద్మారెడ్డి పట్లోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499